వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 03, ఆగష్టు 2024 16 పేజీలు

# స్వచ్ఛదనం-పచ్చదనంను విజయవంతం చేద్దాం



నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా ,ప్రభాతవార్త : శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్‌లతో కలిసి అన్ని మండలాల స్పెషల్ ఆఫీసర్లు, తహ సీల్దార్లు, ఎంపిడిఓలు, గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు, ఏ.పీ.ఎం.లు, పంచాయితీ కార్య దర్శుల తో

2లో..

# తీగరాజుపల్లి భూకబ్జాల కథ కంచికేనా...?



9లో

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ఆదేశాలిచ్చినా అధికారుల మౌనమేలా..!
- 563 సర్వే నెంబర్‌లో కోట్ల రూపాయల విలువ చేసే గ్రామకంట్ల భూములు గులాబీ నేతలు మింగారు
- గ్రామ సెక్రటరి రెవిన్యూ అధికారులు, మాజీ సర్పంచ్‌లు కుమ్మక్కయ్యారా..?
- ఇది కాంగ్రెస్ పాలనా..! బిఆర్ఎస్ పాలనా...!
- గ్రామ పెద్దలకు భారీగా ముడుపులు
- భూకబ్జాకు పాల్పడిన ఓ మాజీ ఎంపిపి

ప్రభాతవార్త- ప్రతినిధి హన్మకొండ

గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ, అసైన్డ్, గ్రామకంట్ల, దేవాదాయ శాఖ, చెరువు శిఖాల భూములను గుట్టలను సైతం కోట్ల రూపాయలు విలువ చేసే భూములను గులాభీ నేతలు కబ్జాలకు పాల్పడిన విషయం విధీతమే చారిత్రాత్మకమైన ఓరుగల్లు నగరంతో పాటు ఉమ్మడి జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లో కోట్ల రూపాయలను దర్జాగా కాజేసిన సంఘటనలు





















# స్వచ్ఛదనం-పచ్చదనంను విజయవంతం చేద్దాం

మొదటి పేజీ తరువాయి

స్వచ్ఛదనం – పచ్చదనంపై సమీక్ష నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 5 నుండి 9వ తేది వరకు కొన సాగునున్న స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయితీలలో ఐదు రోజులపాటు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ గ్రామపంచాయితీ స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి, ఆశా కార్యకర్త, వీఓలతో కమిటీని ఏర్పాటు చేసుకొని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలోని ఆసక్తి గల యువతను, పాఠశాలల హెచ్.ఎం.లు మెడికల్ ఆఫీసర్లను కూడా కమిటీలో ప్రాతినిథ్యం కల్పించవచ్చని సూచించారు. తక్షణమే కమిటీలను ఏర్పాటు చేసుకొని, మండల ప్రత్యేక అధికారుల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నందున అధికారులు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని ఎవరూ సెలవులు పెట్టకూడదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తనతో పాటు ఇతర జిల్లా స్థాయి అధికారులు ఆకస్మికంగా సందర్శించిన సమయాలలో ఎక్కడైనా నిర్వహణపరంగా లోపాలు ఉంటే, సంబంధిత అధికారులు అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన నివేదికలను రోజువారీగా సమర్పించాలని ఆదేశించారు.



### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి...

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హితవు పలికారు. అదేవిధంగా త్రాగునీటి సరఫరా వ్యవస్థను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలనిచ ఎక్కడైనా మలేరియా, డెంగ్యూ వంటి కేసులు నమోదైతే తక్షణమే స్పందిస్తూ యుద్ధప్రాతిపదికన నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ముగిసిన అనంతరం కూడా శానిటేషన్, వాటర్ సప్లై తీరుతెన్నులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మరో రెండు మూడు నెలలపాటు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా అందరినీ భాగస్వాములు చేస్తూ స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ప్రారంభం రోజున ఎక్కడికక్కడ ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు వ్యాసరచన వంటి పోటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులను సందర్శించి పచ్చదనం పెంపొందేలా విరివిగా మొక్కలు నాటాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే, వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్లు తదితర చోట్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాటి ఆవరణలు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వనమహోత్సవం లక్ష్య సాధనకు చిత్త శుద్ధితో కృషి చేయాలని అన్నారు.



మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించి, క్లోరినేషన్ జరిపించాలని, నివాస ప్రాంతాల నడుమ మురుగు నీరు, వర్షపు జలాలు నిలువ ఉండకుండా చూడాలన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం నిర్వహణలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు క్రియాశీలక పాత్ర పోషించాలని, మండల ప్రత్యేక అధికారులు నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయ సంఘాల మహిళలను, స్థానిక నాయకులను, యువజన సంఘాలను భాగస్వాములు చేస్తూ పంచాయితీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ వర్గాల వరందరు స్వచ్ఛదనం – పచ్చదనంలో పాలుపంచుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధఙకారులు, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డిసిఎస్ఓ రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, డిడబ్లుఓ స్వర్ణ లతలీనిన, డిఎమ్ అండ్ హెచ్ఓ అప్పయ్య, జెడ్పిసిఈఓ, డిపిఓ, ఏపిడి, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయండి.
### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ప్రవేసించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి, ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మమిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డి.ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్, ఇజల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో తల్లి పాలతో తల్లులు, పిల్లలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగించాలని, ముఖ్యంగా బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే, వీలైనంత త్వరగా తల్లిపాలు ప్రారంభించేలా చూడాలని. బిడ్డ మొదటి ఆరునెలల వయసు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇప్పించడం, ఆరు నెలల తర్వాత అనుబంధ కుటుంబ ఆహారం అందించే విధానం అలవాటు చేయాలన్నారు. రెండేళ్ల వయసు వరకు వీలైనంత ఎక్కువ కాలం తల్లిపాలు ఇప్పించడం సరైన పోషణ విధానం పాటించడంపై వివరించాలని పేర్కొన్నారు. ఆగస్టు మొదటి వారంలో నిర్వహించే ఈ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన, జిల్లా ఆరోగ్య వైద్యాధికారి అప్పయ్య, జిల్లా విద్యాశాఖాధికారి పాణిని, ఇతర జిల్లా అధికారులు, సీడిపిఓలు శిరీష, ప్రేమలత ముత్తమ్మ, సూపర్వైజర్లు, ప్రాజెక్టు స్థాయి కోఆర్డినేటర్లు వెంకట రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సీలింగ్ భూమి అన్యాక్రాంతంపై
# సర్వే నిర్వహిస్తాం
### వరంగల్ మండల ఎమ్మార్వో ఇక్బాల్

### 'భూములు ఏమాయే' వార్త కథనానికి స్పందన

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 02, ప్రభాతవార్త



వరంగల్ నగరం దేశాయిపేట పరిధిలోని 306 సర్వే నెంబర్‌లో సీలింగ్ భూమి కబ్జాకు గురైందని ఇటీవల వార్త పత్రికలో ప్రచురితమైన వరుస కథనాలకు వరంగల్ మండల ఎమ్మార్వో ఇక్బాల్ స్పందించారు. 306 సర్వే నెంబర్‌లో సబ్ డివిజన్ల వారీగా కబ్జాకు గురైన సీలింగ్ భూమిని ఎడి సర్వేతో పాటు ఇద్దరు ప్రభుత్వ సర్వేయర్‌లతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన అనంతరం వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని శుక్రారం ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో కూడా 92 సర్వే నెంబర్‌లో కోట్ల విలువ చేసే భూమి కబ్జాకు సంబంధించిన అంశాన్ని తానే స్వయంగా పర్యవేక్షించి ప్రభుత్వ భూమిని గుర్తించి తాను అందించిన నివేదిక ప్రకారం కబ్జాదారులపై క్రిమినల్ కేసులకు సిఫార్సు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ అంశంపై వారు హైకోర్టులో తనపై కూడా కంటెంట్ కేసు వేయడం జరిగిందని, దానిని ఏ మాత్రం లెక్క చేయకుండా అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు తాను నిజాయితీగా కృషి చేశానని తెలిపారు. ముఖ్యంగా కబ్జా చేసి వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్యా చర్యలకు సిఫార్సు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అన్యాక్రాంతమైన దేశాయిపేట సీలింగ్ భూములను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి వారం లోగా సమగ్ర నివేదికన జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని తెలిపారు.

# టెక్నాలజీకి మానవత్వాన్ని జోడించాలి
### ప్రముఖ శాస్త్రవేత్త చింతం నరేందర్

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 02, ప్రభాతవార్త

రామరాజ్యం మళ్లీ వస్తుందని దేశంలో వైపరీత్యాలన్నీ సమసి పోయేలా టెక్నాలజీకి మానవత్వాన్ని జోడించి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ తో మనమంతా ముందుకు వెళ్లాలని ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు శాస్త్రవేత్త చింతం నరేందర్ అన్నారు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పేరు ప్రఖ్యాతలు గడించిన నరేందర్ శుక్రవారం ఓరుగల్లు భద్రకాళి ఆలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీకి మానవత్వాన్ని జోడించి ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగానే తన పరిశోధనలు ముందుకు సాగుతాయన్నారు. వరంగల్ రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని భద్రకాళి అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, తనకు గొపనప అనుభూతి కలిగించిందన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట వారి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, బంధు మిత్రులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం -పచ్చదనం విజయవంతం చేయండి
### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
### డివిజన్లకు ప్రత్యేకాధికారుల నియామకం
### 5 నుంచి 9 వరకు కార్యక్రమం

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 02, ప్రభాతవార్త

స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో బల్దియా ఉన్నతాధికారులు సిబ్బందితో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం -పచ్చదనం పేరుతో ఐదు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడానికి ప్రణాళికను ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్లక ప్రత్యేక అధికారులను నియమంచడం జరిగిందన్నారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ల సహకారంతో వార్డు ఆఫీసర్ల ఆర్‌పిలను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలు విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోజువారి కార్యక్రమ నిర్వహణను సంబంధిత ప్రత్యేక అధికారులు డ్యాకుమెంట్ రూపంలో పొందుపరిచిన అవసరం మేరకు ఫొటోలు తీసుకుని సిద్ధంగా ఉండాలని కార్యక్రమం విజయవంతం కోసం మెప్మాకు చెందిన ఆర్పీలు స్వయం సహాయక మహిళా సభ్యులతో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బల్దియా పరిధిలో హన్మకొండ, వరంగల్ జిల్లాలో ప్రతిరోజు ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని అక్కడ పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఐదు రోజుల పాటు అధికారులకు, సిబ్బంది సెలవులు అనుమతి లేదని కమిషనర్ తెలిపారు. తొలిరోజు ఆగస్టు 5న కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ఆ రోజున స్థానిక డివిజన్ కార్పొరేటర్ సహకారంతో యూత్ వార్డు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఇండ్లలో చెత్తను వేరు చేయడంపై దృష్టిసారించేలా చూడాలన్నారు. పాఠశాలల్లో పారిశుధ్యం, వ్యక్తిగత శుభ్రం, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రసగం, వ్యాసరచన పోటీలు నిర్వహించడం, వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్ర పరచడం చెత్త వల్నరబుల్ పాయింట్స్‌పై దృష్టి సారించా లన్నారు. ఏరియా వారీగా శుభ్రం చేయడం అన్ని



ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, హాస్టళ్లు, పిహెచ్‌సిలు, బస్టాంప్‌లు మొదలైన వాటి శుభ్రత డివిజన్లలో చెత్త తరలింపు వాహనాల జిపిఎస్ ట్రాకింగ్ పరిశీలించడం, ప్లాసిక్ వాడకం పట్ల కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించడం డివిజన్‌లో ఉన్న పొదలు తొలగించడం కోసం శ్రమదానం నిర్వహించడం , స్లమ్ ఏఇరయాలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని ఆవాసాలు గుర్తించడం చేయాలన్నారు. ఆగస్టు 6న నీటి సరఫరా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంచడం డివిజన్‌లోని ఉన్న అన్ని తాగునీటి వనరులను శుభ్రం చేయడం, క్లోరినేషన్ చేయడం, నీటి సరఫరాలో భాగంగా కనీసం మూడు పాయింట్ల వద్ద క్లోరినేషన్ పాయింట్లు ముంగింపు పాయింట్ల వద్ద నిర్వహించడం, బలహీన వర్గాలకు చెందిన కాలనీలు, స్లమ్‌లో తాగునీటి పరిస్థితి తెలుసుకోవడం లాంటివి చేయాలన్నారు. 7న రోడ్లపై గుంతలు, లోతట్టు ప్రాంతాలు గుర్తించడం, డివిజన్‌లో శిథిల భవనాలు తొలగించే ప్రాంతాలు గుర్తించే క్రమంలో ఆ వ్యర్థాలు గుంతల్లో వేసి పూడ్చే విధంగా చూడాలన్నారు. 8న కుక్క కాటుపై అవగాహన, 9న ప్రభుత్వ సంస్థలు, స్థలాలు శుభ్రపరచడం డివిజన్‌లో అన్ని కుటుంబాలు శుక్రవారం డ్రైడేగా పాటించి నిల్వ నీటిని తొలగించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముందుస్తుగా అన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా అనుకున్న స్థాయిలో విజయవంతం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, ఎస్సీలు, ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్ఓ డా. రాజేష్, సిటీ ప్లానర్ శైలజ, బయాలజిస్టు మాధవరెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైల్వే ప్రయాణాల్లో రాయితీ పునరుద్ధరించాలి

గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త



రైల్వేశాఖ ద్వారా గతంలో జర్నలిస్టులకు అమలు చేసిన చార్జీలపై రాయితీని పునరుద్ధరించే దిశగా వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కృషి చేయాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడ్యా రామునాయక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తేజావత్ రవినాయక్, బానోతు లక్ష్మణ్‌నాయక్‌లు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. జిల్లా పర్యటనలో భాగంగా మండలంలోని మచ్చర్ల గ్రామంలోని తన నివాసగృహంలో శుక్రవారం అందుబాటులో ఉన్న హుసేన్‌నాయక్‌ను అసోసియేషన్ ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేసారు. ట్రైబల్ జర్నలిస్టులకు ఆర్థికంగా చేయూతనందించేందుకు ప్రభుత్వ పరంగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎజెన్సీ మండలాల్లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, రైల్వే పాసులను పునరుద్ధరించాలని, అక్రిడేషన్ కమిటీల్లో ట్రైబల్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని, అందరికి అక్రిడేషన్ కార్డులు అందేలా చూడాలని, కార్పోరేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని, తరచుగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన హుసేన్‌నాయక్ సంబంధిత అధికార యంత్రాంగంతో మాట్లాడి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బోడ రాజునాయక్, బానోతు నర్సింహనాయక్, భూక్య మంగీలాల్‌నాయక్, భూక్య నర్సింహనాయక్, భూక్య మోహన్‌నాయక్, లావుడ్య వెంకన్ననాయక్ ఉన్నారు.

# గద్దె పూర్తి చేయరు-విగ్రహం నిలబెట్టరు

## సగంలో వదిలేసిన ఎన్‌హెచ్ అధికారులు

గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త

గూడూరులోని బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎన్‌హెచ్ అధికారులు ప్రారంభించిన పనులు ఆరంభ శూరత్వంగానే మిగిలిపోయాయి. నాలుగేళ్ల క్రితం జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బస్టాండ్ సెంటర్‌లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలిగించి బస్టాండ్‌లో పడేసారు. రహదారి వెడల్పు పనులకు సంబంధించి అన్ని పనులు పూర్తయిన తర్వాత మళ్లీ విగ్రహాన్ని యదాతథంగా ఏర్పాటు చేస్తామని అప్పట్లోనే స్థానిక అంబేద్కర్ సంఘాలను ఒప్పించిన కాంట్రాక్టర్లు, అధికారులు విగ్రహాన్ని తొలిగించారు. అయితే రోడ్డు పనులు పెండింగ్‌లో పడిపోవడంతో విగ్రహ ఏర్పాటు ప్రక్రియ కూడా నిలిచిపోయింది. అంబేద్కర్ జయంతి, వర్థంతి వేడుకలను నిర్వాహకులు మాత్రం ఇంతకాలంగా అదే స్థలంలో ప్లెక్సీలు పెట్టి నిర్వహిస్తు వస్తున్నారు. దీంతో ఎట్టకేలకు బస్టాండ్ సెంటర్‌లో మళ్లీ ఒక కొత్త అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసే దిశగా చర్యలకు ఉపక్రమించారు. ఇందుకు అప్పటి జిల్లా కలెక్టర్ విగ్రహ ఏర్పాటు పనులను ఎన్‌హెచ్ ఇంజనీరింగ్ అధికారులకు పురమాయించిన క్రమంలో ఎనిమిది మాసాల క్రితం గద్దె నిర్మాణ పనులు ప్రారంభించారు. కొద్ది రోజులు వేగంగా ఈ పనులు జరగగా ఆ తర్వాత మధ్యలోనే పనులను నిలిపివేసారు. గద్దె నిర్మాణం వాస్తుకు లేదన్న కొందరి అభిప్రాయాలు, ఇంకా రోడ్డు నిర్మాణ భాధ్యులకు బిల్లులు రాలేదన్న కారణాలతో గద్దె నిర్మాణ పనులు ముందుకు సాగకుండా నిలిపేసినట్లు తెలిసింది. అంబేద్కర్ సంఘం వారు ఎన్‌హెచ్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి రూపొందించిన డిజైన్ ప్రకారం గద్దెను నిర్మించి దానిపై అంబేద్కర్ కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించాలని పనుల ప్రారంభంలో నిర్ణయించుకున్నారు. కాని గద్దె నిర్మాణం పూర్తి చేయడంలోనే నెలల తరబడిగా చోటు చేసుకుంటున్న జాప్యం కారణంగా అది పూర్తయ్యేదెన్నడు...ఒక వైపు బస్టాండులోనే సంవత్సరాల తరబడిగా నిర్లక్ష్యపు నీడన మగ్గిపోతున్న అంబేద్కర్ విగ్రహాన్ని ఎవరు పట్టించుకోకుండా ఉండగా కొత్త విగ్రహ ఏర్పాటు విషయంలో కూడా పట్టింపులేని ధోరణి కొనసాగడం విమర్శలకు దారి తీస్తున్నది. ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం మరోమారు ధృష్టి సారించి బస్టాండ్ సెంటర్‌లో నిర్మాణ దశలోనే ఉండిపోయిన గద్దె నిర్మాణం సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టాలని, వచ్చే అంబేద్కర్ వర్థంతి నాటికల్లా ఈ పనులు పూర్తయ్యేలా చూడాలని పట్టణవాసులు కోరుతున్నారు.



# అటవీశాఖలో గోల్ మాల్ పనులు

**పై అధికారులే పట్ట పగ్గాలు లేకుండా దోపిడి శ్రమ దోపిడి**

**క్రింది స్థాయి సిబ్బందిది మండల స్థాయి పెద్ద బాష్ నుండి**

**జిల్లా బాష్ వరకు ఏమీ లేదా జలగలంచ చెక్‌పోస్టులో**

**లక్షలు వసూల్లు ఈ వసూళ్లపై ఇంటలిజెన్సీడిఎస్పీ ఆరా**

మేడారం, ఆగస్టు 02, ప్రభాతవార్త:

అటవీశాఖలో గోల్ మాల్ పనులు జవదాటుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. పరిపాలన చేసే జిల్లా బాషే గడపదాటి పోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. తునికాకు బోనస్ నుండి మొదలుకొని ఉద్యోగాల భర్తీ వరకు గోల్ మాల్ పనులే చేస్తున్నారు. ఎవరైనా క్రింది స్థాయి సిబ్బంది పెదవి విప్పినట్లు తెలిస్తే వాళ్ల ఖానా ఖతమే అన్న చందంగా ఉంటుంది. ఇటీవల ఓ దిన పత్రికలో కథకం కూడా ప్రచుతరితమైంది. ఈ విషయం జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. ఇదిలా ఉండగా, జలగలంచ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఇసుక లారీ వద్ద వచ్చి పోయేటప్పుడు పెద్ద మొత్తంలో వసూల్లు చేస్తున్నారు. ఈ వసూళ్ల డబ్బులతో ఏం చేస్తున్నట్లు. ? అని ఎవరైనా అడిగితే జిల్లా బాష్‌కే తెలుసు అంటున్నారు. ఈ లక్షల డబ్బులతో అడవిలో పారిశుధ్య పనులు, పర్యావరణం కోసం పాటు పడుతున్నట్లు చెప్పడమే చేసిన దాఖలాల్లేవంటున్నారు. ఒక రోజుకు రూ. 1 లక్ష వసూళ్లు అవుతున్నాయని ఆరోపణలు. ఈ లక్షలాది రూపాయలు ఏమైపోతున్నాయి ? ఎక్కడ పారిశుధ్య పనులు చేస్తున్నట్లు అని పలు మార్లు ప్రజలు, పర్యాటకులు అడవీశాఖ ఉన్నతాధికారులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా బాష్ ప్రజలకు జవాబుదారిగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటు పోలీస్‌శాఖ, అటు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే ను ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్నారు. కానీ అటవీశాఖలో గ్రీవెన్స్ డే ఎందుకు నిర్వహిచడం లేదని పలు మండలాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, అటవీశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్నారు.







# గూడూరులో అంగన్వాడీల ర్యాలీ

గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త



ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం గూడూరులో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రాజెక్టు స్థాయిలో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు తల్లి పాల ప్రాధాన్యతను వివరించే నినాదాలతో ర్యాలీ చేపట్టారు. బిడ్డ జీవిత కాలం ఆరోగ్యంగా ఉండేందుకు తల్లి పాలనే పట్టాలని, అన్ని రకాల పోషక విలువలతో ఉండే తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని ఈ ర్యాలీ ద్వారా వివరించారు. ప్రతి బాలింత తమ చిన్నారులకు తల్లిపాలే పట్టే విధంగా ఆయా కుటుంబాల వారు చూడాలని కోరారు. బస్టాండ్‌లో మానవహారం నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించారు. తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిస్తామని అంగన్వాడీ టీచర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గూడూరు సిహెచ్‌సికి వెళ్లి అక్కడ అప్పుడే ప్రసవించిన తల్లులను కలిసి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్‌వైజర్లు, పోషణ్ అభియాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్టీ కార్పోరేషన్ రుణాలు విడుదల చేయాలి

గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త



గతంలో ఎస్టీ కార్పోరేషన్ ద్వారా రుణాల కొరకు ధరఖాస్తులు చేసుకొని ఎదురు చూస్తున్న గిరిజన కుటుంబాల వారికి న్యాయం జరిగే విధంగా వెంటనే సదరు రుణాలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్టీవిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్‌ను మచ్చర్లలోని ఆయన నివాసగృహంలో కలిసి వినతిపత్రం అందజేసారు. గిరిజన కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం ఉపాధి పథకాల కోసం మంజూరు చేసిన రుణాలను లబ్దిదారులకు చెల్లించడంలో చోటు చేసుకున్న జాప్యాన్ని తొలిగించాలని కోరారు. ఇప్పటికైనా సాధ్యమైనంత త్వరలో ఎస్టీ కార్పోరేషన్ ద్వారా పెండింగ్ రుణాలను అందించే విధంగా ఎస్టీ కమీషన్ ద్వారా చొరవ చూపించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బానోతు భాస్కర్, బోడ బాలు, బోడ మురళిలు ఉన్నారు.

# గౌతమి నంది అవార్డు అందుకుంటున్న అలకనంద రాథోడ్

మల్హర్‌రావు, ఆగస్టు 02, ప్రభాతవార్త

మండలంలోని గ్రామానికి చెందిన వర్ధమాన నృత్య కళాకారిని బేబి అలకనంద రాథోడ్ గౌతమ నంది అవార్డు అందుకోవడం జరిగింది. బేబి అలకనంద జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతూ భరత నాట్యం పట్ల తనకున్న ఆసక్తిని చూపుతూ గత రెండు సంవత్సరాలనుండి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలల్లో తన నృత్యాన్ని ప్రదరిస్తూ ఇప్పటికే జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి, పలు రకాల అవార్డులను సొంతం చేసుకుంటూ 2024 ఉగాది పురస్కారం అందుకుని ప్రముఖుల ప్రశంసలు పొందింది. మే నెల హైదరాబాద్ లో గౌతమేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగి జాతీయ స్థాయి సాంస్కృతిక నృత్యకళ ప్రదర్శన పోటీలలో తన నృత్య



ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుని 2024 గౌతమి అవార్డుతో పాటు జాతీయ స్థాయి ఐకాన్ అవార్డుకి ఎంపికయ్యారు. ఇటీవల హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రముఖ తెలంగాణ సంఖ్యా శాస్త్రవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా 2024 గౌతమి నంది అవార్డు మరియు జాతీయ స్థాయి ఐకాన్ అవార్డుని అందుకున్నారు. కార్యక్రమం అనంతరం దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ భరత నాట్యం పట్ల బేబి అలకనందకు ఉన్న నైపుణ్యాన్ని చూసి అభినందించారు. కార్యక్రమంలో గోదావరిఖని ఏసీజి మడత రమేష్, గౌతమేశ్వర గోసంరక్షణ సమితి చైర్మన్ విద్యాసాగర్, విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల అకాడమి చైర్మన్ ఎస్వీఆర్, మన మంథని వెబ్సైటన డైరెక్టర్ అవదానుల హరిప్రసాద్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, ఉజ్వల, ఎస్‌సిసిలన కొండి కుమార్ మాధవి, పోషమల్లు, డాక్టర్ శివానంద్ శ్వేత, నాని మాస్టర్ మరియు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు రంపం తగిలి కూలి మృతి

చిట్యాల, ఆగస్టు 02, ప్రభాతవార్త



మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన సాడి వెల్లి పైడయ్య (55) అనే కూలి చెట్టు కోస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు రంపం చాతికి తగిలి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన భోగం భద్రయ్య ఇంటి వద్ద ఉన్న చెట్టును తొలగించేందుకు కూలి రంపముతో కొస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు రంపం చాతికి తగిలి తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రావణ్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి బంధువులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని ఎస్ఐ చెప్పారు. మృతుడికి భార్య లక్ష్మి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసులు మెరుపు దాడి

రేగొండ, ఆగస్టు 02, ప్రభాతవార్త

గుడుంబాస్థావరాలపై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రోజున రామన్నగూడెం తండాలో ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో గుడుంబాస్థావరాలపై దాడులు నిర్వహించి 10 లీటర్ల గుడుంబా, 100 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారు చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. అనంతరం గ్రామ కూడలిలో ఎస్ఐ ఎస్ రవికుమార్ గ్రామంలోని ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఇలాంటి చెడు కార్యకలాపాలకు పాల్పడిన, ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా, గంజాయి కి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీస్‌లకు పర్సనల్గా సమాచారం అందించవచ్చు అని అన్నారు. సమారాచం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణి పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలి

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, భూపాల్

భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త

సింగరేణి పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో సకల జనుల సమ్మె వలే పోర్టీకు అతీతంగా ముందుకు రావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, భూపాల్ పిలుపు ఇచ్చారు. సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన సింగరేణి పరిరోణ బస్సు యాత్ర గురువారం రాత్రి భూపాలపల్లికి చేరుకోగా, శుక్రవారం ఉదయం 7 గంటలకు సీపీఐ జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో గణపురం మండలం కేటికే 8వ గని వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కేంద్రంలోని ఓపెన్‌కాస్టులో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే విధంగా కుటుంబాలు సైతం ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. సింగరేణి బలహీనపడితే ఉనికిని కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు వాటాదారులుగా ఉండి కూడా సింగరేణికి భవిష్యత్ లేకుండా చేస్తున్నారని తెలిపారు. కేవలం సింగరేణి ద్వారా వచ్చే డివిడెంట్, లాభాలను తీసుకోవటంలో శ్రద్ధ చూపే శ్రద్ధ కొత్త



బ్లాకును కేటాయించి, సంస్థ భవిష్యత్‌ను కాపాడి మరి కొంత మందికి ఉపాధిని కల్పించాలని దృష్టితో చూడటం లేదని విమర్శించారు. మంచిర్యాల, రామక్రిష్ణపూర్‌లో బావులు మూతపడ్డాయని అన్నారు. శ్రావనపల్లి వేలం పాటకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో సహా డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క హాజరై రిబ్బన్ కట్ చేశారని ఆరోపించారు. బిజేపి, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు ఒక్కటే అని విమర్శించారు. ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం 10 నుంచి 300 బ్లాకులను వేలం వేయటం జరిగిందని, ఈ వేలం వేయటాన్ని నిరసిస్తూ 2015, 2016, 2017లలో కార్మిక సంఘాలు ఏఐటియుసి ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మెకు పిలుపు ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. అందులో భాగంగానే తెలంగాణ నుండి శ్రావనపల్లి బొగ్గు బ్లాకును వేలం వేయటానికి పూనుకున్నారని అన్నారు. పార్లమెంట్‌లో మైనింగ్ యాక్ట్ ప్రవేశపెడితే బిఆర్‌ఎస్ ప్రభుత్వం దానికి మద్దతు పలికి ఆ బిల్లును పాస్ చేసించిందని, ఎలాంటి అర్హతలు లేని అరబిందో, అవంతిక కంపనీలకు గనులను లీజుకు కట్టబెట్టిన ఘనత బిఆర్‌ఎస్‌కు దక్కుతుందన్నారు. అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను వేలంలో పాల్గొనకుండా చేసి దొడ్డిదారిన అగ్రిమెంట్ చేసుకొని తన అనుచరులకు టెండర్లను కట్టబెట్టిందని విమర్శించారు. అలాగే మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ నుండి ఎన్నికైన గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి గనుల వేలాన్ని హైదరాబాద్‌లోనే వేలం పాటలో పెట్టడాన్ని మండిపడ్డారని, సింగరేణి బ్లాకులను వేలం వేయటం ఆపకుంటే 2023 తర్వాత సింగరేణి మూసివేసే ప్రమాదం ఉందని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం పునర్విభజన చట్టం ప్రకారం సింగరేణి గనులను సింగరేణి సంస్థకే కేటాయించే విధంగా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని కేంద్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆశయ్య, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, జిల్లా కార్యదర్శి బందు సాయిలు, బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య, నాయకులు ప్రసాద్, రాజయ్య, రాజేందర్, రహీం తదితరులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## జాతీయ స్థాయి ప్రేరణ పోటీలకు ఎంపికైన విద్యార్థిని స్రవంతి

చిట్యాల, ఆగస్టు 02, ప్రభాతవార్త



మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలకు చెందిన కొడారి స్రవంతి జాతీయస్థాయి ప్రేరణ పోటీలకు ఎంపికైనట్లు భూపాలపల్లి డిఈఓ రాజేందర్ తెలిపారు. ఈనెల 26 నుండి అక్టోబర్ 6 వరకు గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి ప్రేరణ పోటీలకు వ్యాసరచన విభాగానికి కొడారి స్రవంతి ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా డీఈవో రాజేందర్ జాతీయ స్థాయి ప్రేరణ పోటీలకు ఎంపికైన విద్యార్థిని స్రవంతిని అభినందిస్తూ, ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, గైడ్ టీచర్ సాదు మమత, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఈ సందర్భంగా డిఇఓ పేర్కొనారు.

## మిత్రుడికి ఆర్థిక సహాయం అందించిన సహచరులు

చిట్యాల, ఆగస్టు 02, ప్రభాతవార్త



మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన తిప్పనవేణి విజయ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండు కాళ్లు ప్రమాదానికి గురై నడవలేని స్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న తన సహచరులు 2009-10 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు విజయ్‌ని ఆదుకునేందుకు ఉపక్రమించారు. ఈ మేరకు శుక్రవారం పరామర్శించి, బియ్యం, రూ 15 వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. లవన్‌బాబు, శరత్ కుమార్, ప్రశాంత్, నరేష్, సతీష్, సందీప్, నవీన్, చైతన్య గుప్తా, నాగరాజు, ప్రశాంత్, హరీష్ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### -కాళేశ్వరం ఎస్సై చక్రపాణి

కాళేశ్వరం, ఆగస్టు 02, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కాళేశ్వరం గ్రామంలోని నాయకపు వాడలో కొంతమంది గుడుంబా అమ్ముతున్నారనే సమాచారంతో ఎస్సై చక్రపాణి వారి సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా ఆదివాసి తెగలలో నాయకపోడు కులస్తులు మత్తు పదార్థాలలో ఒకటైన గుడుంబా నాటు సారకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎస్టి కులాలకు విద్య ఉద్యోగ పరంగా గొప్ప గొప్ప అవకాశాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న వాటిని వినియోగించుకోవడంలో యువత విఫలమవుతున్నారని పిల్లలు యువకుల పట్ల తల్లిదండ్రులు అవగాహన రాహిత్యంగా ఉండకూడదని విద్యారంగంలో పిల్లలు రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. తనిఖీలలో మద్యం గుడుంబా లభ్యం కాలేదని ఎస్సై తెలిపారు. సివిల్ పోలీసులు పాల్గొన్నారు.



# తెలంగాణలో బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి

**-సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**




*హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:*
కేంద్ర బీజెపి దేశవ్యాప్తంగా బొగ్గు గనులను వేలం వేస్తూ దేశ సహజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించబోతున్నదనీ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ విమర్శించారు. శుక్రవారం హనుమకొండ రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో సిఐటియు జిల్లా కమిటీ సమావేశం టి ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కూడా వేలంలో పెట్టిందని సింగరేణి కూడా ప్రైవేట్ సంస్థలతో పోటీ పడాలని అంటున్నదని ఈ విధానిన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకి వస్తుందన్నారు. తెలంగాణలో బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయి ంచాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలని సింగరేణి బొగ్గు బ్లాకుల సాధన కోసం సిఐటియు ఉద్యమిస్తుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఆఫీస్ బేరర్స్ గాదె ప్రభాకర్ రెడ్డి, బొట్ల చక్రపాణి, పుల్ల అశోక్, కె ఐలయ్య, బొల్లారం సంపత్, ఎస్ మొగిలిలు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాల పనులను త్వరగా పూర్తి చేయాలి

**- హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:*



హనుమకొండలోని ప్రభుత్వ ఐటిఐలలో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాల పనులను త్వరగా పూర్తి చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం ములుగు రోడ్లని రెండు ప్రభుత్వ ఐటిఐలను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ప్రభుత్వ ఐటిఐలను ఉన్నతీకరించడానికి ఆధునిక వర్క్ షాపులు, కొత్త యంత్రాలు, పరికరాలు ఏర్పాటు చేయుటకు నిర్మిస్తున్న భవనాలను పరిశీలించారు. భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అలాగే కాజీపేటలోని ప్రభుత్వ ఐటిఐ నీ సందర్శించి భవన నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు. అధికారులు ఆ ఐటిఐలో స్థలం కొద్దిగా ఉందని తెలుపగా ఆ స్థలంలోనే నూతన భవన నిర్మాణం కోసం ప్లాను తయారు చేయాలని అధికారులకు సూచించారు. కాజీపేట ఐటిఐ దగ్గరలో ఎలాంటి స్థలాలు లేనందున అక్కడే భవన నిర్మాణం చేపట్టాలని అన్నార. ఈ కార్యక్రమంలో ప్రాంతాయ ఉపసంచాలకులు సీతారాములు, ప్రిన్సిపాల్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాంపూర్ మామిడి తోటలో బంజారుల వనభోజనాలు

*ప్రభాతవార్త-బాలసముద్రం:*
ఈ నెల నాలుగో తేదీన రాంపూర్‌లోని మామిడి తోటలో బంజారుల ఐక్యత కోసం ట్రై సిటిలో ఉన్న బంజారా కుటుంబ సభ్యులందరూ వనభోజనాల కార్యక్రమంలో పాల్గొని బంజారా ఐక్యతను చాటాలని కమిటీ కన్వీనర్లు వి.ఎస్.నాయక్, బి వెంకన్న నాయక్‌లు ఒక ప్రకటనలో తెలియజేశారు. వన భోజనాల కమిటీ నాయకులు డాక్టరన చందు నాయక్, బి హేమ నాయక్, బి సోమ నాయక్, కిషన్ నాయక్, ఆర్టీసీ ఎం రమేష్ నాయక్, నరసింహనాయక్, డాక్టరన బాలాజీ నాయక్, జర్నలిస్టు వెంకట్ నాయక్, పి రవీందర్ నాయక్, వినోద్ లోక్ నాయక్, జి మదన్ లాల్, డి .జగ్రాం నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, మల్సూర్య నాయక్, సాంబయ్య నాయక్ తదితరులు ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని బంజారా బంధుమిత్ర వనభోజనాల కమిటీ తరపున ట్రైసిటిలోని బంజారారులను బంజారా మిత్ర కమిటీ సభ్యులు కోరారు.



## రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలి

*ప్రభాతవార్త-బాలసముద్రం:*




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఆరు గ్యారెంటీలతో పాటు ఇంకా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 7 నెలలు పూర్తయిందని ఇచ్చిన హామీల అమలుకు పూనకోవడంలో పూర్తిగా విఫలమైందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ వరంగల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హన్మకొడండ మండల తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం హన్మకొండ డిప్యూటీ తహసీల్దార్ ఎం. రంజిత్ కుమార్‌కి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు ఇండ్లు ,ఇళ్ల స్థలాలు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు 10 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నారని తాము వృద్దులు అవుతున్న తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్లు అయి, పెళ్లియి వేరుపడి ఇరుకు గదుల్లో దీనంగా బతుకుతున్న పేదజీవులు వీటికోసం ఎదురు చూస్తున్నారని కేసీఆర్ ఊరించి ఉబ్బించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఏ ఒక్కరికి రాలేదని, కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ లేక సంవత్సరాల కాలమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి అర్షం అశోక్, పిడిఎస్‌చు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, మాస్ లైన్ డివిజన్ నాయకులు మైదం పాణి, సాబరీకాని మోహన్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు బొల్లం రమేష్, సింగం కిషోర్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం వరంగల్ డివిజన్ అధ్యక్షులు అర్సం సుధాకర్, మోహన్ మురళీ, నరేష్, నాగరాజు, రామస్వామి, దామోదర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి యూత్ సమావేశం

*రాయపర్తి ఆగస్టు 2 ప్రభాతవార్త :*



రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండలస్థాయి యూత్ సమా వేశం నిర్వహించినట్లు మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు ఎండి. మహమ్మద్ కళ్యాణ్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల యూత్ అధ్యక్షులు సమావేశమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యువ కార్యకర్తలు అవలంభించాల్సిన వ్యూహాలు, పార్టీ పథకాలు ఏవిధంగా ముందుకు తీసుకపోవాలి అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలియచేశారు. సమావేశంలో యూత్‌నాయకులు పీరని ప్రవీణ్, మండలంలోని అన్నిగ్రామాల గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.




## ఏసీబీకీ పట్టుబడ్డ పర్వతగిరి ఎస్సై

*హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:*



వరంగల్ జిల్లా పర్వతగిరి ఎస్సై గుగులోతు వెంకన్న శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. మామునూర్ సబ్ డివిజన్ పరిధిలో బెల్లం వ్యాపారుల ద్వారా మధ్యవర్తి నుండి రూ. 40వేలను తీసుకుంటుండగగా దృష్టిసారించి స్టేషన్లో రెడ్ హ్యాండెడ్‌గగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అన్నారం పెద్దతండా బెల్లం వ్యాపారులతో ఇటీవల ఎస్సై వెంకన్నకు తగాదా ఏర్పడింది. ఈ క్రమంలో జిల్లా ఏసీబీ అధికారులు దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఎస్సైని ట్రాప్ చేసి పట్టుకున్నట్లు తెలిసింది. కాగా ఎస్సై వెంకన్నను వరంగల్ కోర్టులో హాజరు పరిచినట్లు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## కండక్టర్ పై దాడిని ఖండించిన వరంగల్ రీజినల్ మేనేజర్

**-దాడి చేసిన వారిపై ఎఫ్ఐఆర్ కేసు నమోదు**




*ప్రభాతవార్త-బాలసముద్రం:*
వరంగల్ 2 డిపో కండక్టరన కమలాకర్ రెడ్డిపై బుధవారం సాయంత్రం మల్లంపల్లి బస్ స్టాఫ్‌లో బస్సును ఆపి తల్లి కొడుకులు కండక్టర్‌పై చెప్పులతో దాడి చేయటాన్ని వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో ఖండించారు. ఆర్టీసీలో ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేసేవారిలో డ్రైవర్లు, కండక్టర్లు ప్రధాన పాత్ర వహిస్తున్నారని, అటువంటి వారిపై దాడి చేయడం మంచిది కాదని అన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ కండక్టర్ డ్రైవర్లకు సహకరించాలని ప్రయాణికుల రక్షణ కోసమే కండక్టర్, డ్రైవర్లు బస్సులోని ప్రమాదకరమైన స్థలాల్లో కూర్చోవద్దని తెలియజేస్తారని అన్నారు. కాబట్టి ప్రయాణికులు కండక్టర్ డ్రైవర్లు చెప్పే మాట వినాలని, అంతేగాని విచక్షణ మరిచి కండక్టర్ డ్రైవర్లపై దాడి చేయవద్దని వారు ఏదైనా తప్పు చేస్తే మాకు తెలియజేయాలని రీజినల్ మేనేజర్ టి. విజయభాను అన్నారు. కండక్టర్‌పై జరిగిన దాడి పై ఎఫ్ఐఆర్ నమోదు అయిందని ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ప్రయాణికులందరూ ఆర్టీసీకి సహకరించాలని, దాడి చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.

## రుణమాఫీ నిధులను రైతులకు అందజేయాలి

**-హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:*



పదవ తారీఖులోపు మొదటి దశలో మంజూరైన రుణమాఫీ నిధులను రైతులకు అందజేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ మొదటి దశలో రుణమాఫీ పొందిన రైతలలో రెన్యువల్ కానీ వారిని గుర్తించి వ్యవసా య శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని త్వరగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. బ్యాంకుల వారీగా సమీక్ష చేస్తూ ఎస్బిఐ, యుబిఐ, ఏపిజీవీబీ లాంటి బ్యాంకులు అధిక సంఖ్యలో రుణమాఫీ ఖాతాలు కలిగి ఉన్నందువల్ల అదనపు సిబ్బందని కేటాయించి 15వ తారీఖులోపు మొదటి, రెండవ విడతలలో మంజూరైన రైతుల ఖాతాలను రెన్యువల్ చేయవలసిందిగా అదికారులను ఆదేశించారు. రెండు విడతలలో కలిపి సుమారు 37,00 మంది రైతులకు లబ్ది పొందగగా బ్యాంకర్స్ 8500 మాత్రమే రెన్యువల్ చేశారని తెలిపారు. ఇకపై రోజువారి సమీక్షలో ప్రతిరోజు నివేదిక సమర్పించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ, భ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కళాకారులకు 30 శాతం పీఆర్సీ ఇచ్చిన సిఎం**

**కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు బాదం ప్రవీణ్**

*ములుగు, ఆగష్టు 2, ప్రభాతవార్త :*

తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి సీతక్క, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి, భాషా సాంస్కృతిక శాఖ మామిడి హరికృష్ణ, విజయ్ కుమార్ చిత్రపటాలకు ములుగు జిల్లా టీం లీడర్ రేల విజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం చేశారు. కళాకారులకు ముప్పయి శాతం పీఆర్సీ పెంచినందుకు గాను వారు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు . రాష్ట్రంలో గత ప్రభుత్వం 583 మంది కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి వారికి స్వరాష్ట్రంలో తగిన గౌరవం కల్పించింది. గత పది సంవత్సరాల నుండి 24,514 రూపాయల గౌరవ వేతనం ఇచ్చింది. కాంగ్రేస్ ప్రభుత్వం మాత్రం 583 మంది కళాకారులకు ముప్పయి శాతం పీఆర్సీ ఇచ్చి జీతాన్ని 31,868 రూపాయలకు పెంచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ గత పాలకులు



మాటలకే పరిమితమయ్యారని, కళాకారులకు పీఆర్సీ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాకారులకు 30 శాతం పీఆర్సీ ఇచ్చి కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ ములుగు మండల యూత్ అధ్యక్షులు కుక్కల నాగరాజు, సారధి కళాకారులు రహీమోద్దీన్, మార్త రవి, రాగుల శంకర్, గోల్కొండ బుచ్చన్న, కనకం రాజేందర్, ఈర్ల సాగర్, పోలిపాక తిరుపతి, బోడ కిషన్, రెంటాల భాస్కర్ కుమార్, రామంచ సురేష్, గోల్కొండ నరేష్, కామెర దీపక్, ఉంద్రాతి భాస్కర్, మొగిలిచర్ల రాము, అజ్మీర శ్రీలత, సామ్రాజ్యం శోభ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సిఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని, మహిళా ఎమ్మెల్యేలను అవమానిస్తూ మాట్లాడటం సరికాదు**

**మాజీ ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**

*ములుగు, ఆగష్టు 2, ప్రభాతవార్త :*

నిండు అసెంబ్లీలో మాజీ మంత్రి, సీనియర్ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల, సభలో ఉన్న బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అవమానపరుస్తూ మాట్లాడిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ములుగు మాజీ ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళా ఎమ్మెల్యేలను అవమానిస్తే యావత్ తెలంగాణ మహిళలను సిఎం అవమానించినట్లేనని, ఒక మహిళగా తనకు ఎంతో బాధ కలి గిందని ఆమె ఆవేదన చెందారు. దీనితో రాష్ట్రంలో మహిళా లోకం ముఖ్య మంత్రిపై ఆగ్రహంతో ఉన్నారని, మహిళలు తలుచుకుంటే ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయమని ఆమె అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళలపట్ల ఎంతో గౌరవం చూపే వారని, ఆయనను చూసి రేవంత్ రెడ్డి హుందా తనం నేర్చుకోవాలని, గతంలో అసెంబ్లీలో డీకే అరుణ పట్ల చిన్న పదం తప్పు దొర్లితే స్వయంగా కేసిఆర్ కేటిఆర్ తో క్షమాపణ



చెప్పించి తన హుందాతనాన్ని చాటుకున్నారని గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో ఒక ముఖ్యమంత్రే మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని ఆమె అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గండ్రకోట సుధీర్ కుమార్, జాకారం మాజీ సర్పంచ్ రమేష్, పంచోత్కుల పల్లె మాజీ సర్పంచ్ రవీందర్, సీనియర్ నాయకులు మాషిపెద్ది సత్యనారాయణ, గడ్డమీది భాస్కర్, సురేందర్, గజ్జి నగేష్, దేవ నగరం మాజీ సర్పంచు రాములు, పంచోత్కులపల్లె టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిన్‌క్విస్ట్ కంపెనీకి హైకోర్టు నోటీసులు

**బిల్ట్ కార్మికుల విషయంలో కేసు నమోదు**

**10సంవత్సరాలుగా కార్మికులు అలుపెరగని పోరాటం**

**ఎట్టకేలకు బిల్ట్ కార్మికులకు ఉపశమనం**


*మంగపేట ఆగస్టు2, ప్రభాతవార్త*

కమలాపురం బిల్ట్ వివాదం రోజుకో మలుపు తిరుగుతుంది. కమలాపురం బిల్ట్‌లో పని చేసే కార్మికులకు పూర్తి స్థాయిలో జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై కార్మికులు కోర్టును ఆశ్రయించారు. దీనితో హైకోర్టు ప్రస్తుతం బిల్ట్‌ను స్వాదీనం చేసుకున్న తీసుకున్న ఫిన్‌క్విస్ట్ సంస్థపై కేసు నమోదు చేసి వారికి నోటీసులు ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు. దానికి సంబందించిన నోటీసులను వివరాలను శుక్రవారం విలేకరులకు అందించారు.గత 10సంవత్సరాల క్రితం బిల్ట్‌ను అనేక సాకులు చూపుతూ మూసి వేసిన యాజమాన్యం కార్మికులను నిలువునా ముంచింది. దీనితో కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అయినా వారికి మేము ఉన్నాం అని ధైర్యం చెప్పేవారే కనిపించ లేదు. దీనితో వారి కుటుంబాల పరిస్థితి దారుణంగా తయారైంది. బిల్ట్ కార్మికులు చేసిన డ్యూటీలకు డబ్బులు ఇవ్వాలని అనేక సార్లు మొర పెట్టుకున్నారు. మూసి వేసిన ఫ్యాక్టరీకి జీతాలు ఇవ్వకున్నా ఏదో ఆశతో కాలే కడుపులతో కాపలా కాశారు చివరకు కార్మికులకు అన్యాయం చేశారు. బల్లార్‌పూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్(బిల్ట్), కంపెనీకి సంబందించి అనేక మంది కార్మికులకు దాదాపు కోట్ల రూపాయలు వేతనాలు రావాల్సి ఉండగా వీరంతా దానికి విరుద్దంగా సెటిల్‌మెంట్ చేశారని కష్టపడి పని చేసినా కూడా సదరు కంపెనీ వీరికి చెల్లించాల్సిన వేతనాలు చెల్లించకుండానే ఇక్కడి కంపెనీని మరో కంపెనీకి అమ్ముకున్నారు. బిల్ట్‌ను దాదాపు మూసేసినట్లేనని ఈదే విషయంలో గతంలో ఎన్‌సీఎల్‌టీ కోర్టులో కార్మికులు కేసు వేయడంతో ఆసమయంలో వాదనలు జరగగా ఆలస్యం అయ్యింది. కంపెనీలో పని చేసిన కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బ ందులకు గురి చేశారని మహాబూబాబాద్ లేబర్ కమీషనర్ జిల్లా కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చి అప్పటికీ సంవత్సరం గడుస్తున్నా ఎటువంటి చర్యలు లేవని ఇదే



విషయంలో ప్రిన్సిపల్ సెక్రేటరీ, కలెక్టర్లను సంప్రదించినా ఎలాంటి చర్యలు చేపట్ట లేదని తక్షణమే హైకోర్టులో బిల్ట్ కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఫిన్‌క్విస్ట్ కంపెనీకి హైకోర్టు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణ వాయిదా వేశారు.





# ములుగు వార్త

## మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా

## సిఎం మాట్లాడటం సరికాదు

**జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**

*ములుగు, ఆగష్టు 2, ప్రభాతవార్త :*



గోవిందరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అనుచిత వాఖ్యలతో కించపరుస్తూ మాట్లాడటం సరికాదని మండల అధ్యక్షురాలు బత్తుల రాణి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా ఓట్లతో గెలిచిన ముఖ్యమంత్రి అసెంబ్లీలో మహిళ ఎమ్మెల్యేను అవమానపరిచే విధంగా మాట్లాడటం సరికాదని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కేసిఆర్, కేటిఆర్‌లు మహిళా ఎమ్మెల్యేలను అమ్మ అని సంబోధించేవారని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో సీతక్క ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు ఆమె అడగకుండా ములుగు మీద ప్రేమతో మెడికల్ కాలేజ్, హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్టు మా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహా నాయక్, మాజీ ఎంపీటీసీ వెలిశాల స్వరూప, చుక్క గట్టయ్య, రఘువీర్, బొల్లం ప్రసాద్, కృష్ణారెడ్డి, సింగం చందర్, కరుణాకర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం, పచ్చదనం పై సమీక్ష

*ఏటూర్‌నాగారం,ఆగస్టు 02, ప్రభాతవార్త:*



స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రాజ్యాలక్ష్మీ అధ్యక్షతన శుక్రవారం స్వచ్ఛదనం ... పచ్చదనం కార్యక్రమంపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రమాపతి,ఎంపిడిఓ రాజ్యలక్ష్మీలు మాట్లాడుతూ ఆగస్టు 5 నుండి 9వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించనున్న స్వచ్ఛదనం ... పచ్చదనం కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్త, వీవోలతో కమిటీని ఏర్పాటు చేసుకొని ఈ కార్యక్రమాన్ని పగడ్బంధీగాముగిసే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. గ్రామంలోని ఆసక్తి గల యువతను పాఠశాల హెచ్ఎంలను, మెడికల్ ఆఫీసర్లను కూడా ఈ కమిటీలో ప్రాతినిధ్యం కల్పిం చాలని సూచించారు. స్వచ్ఛదనం, పచ్చదనం అత్యంత ప్రాధా న్యతతో కూడు కున్నందున అధికారులతో మొదలుకొని క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్య క్రమానికి సంబంధించిన నివేదికను రోజు వారిగా సమ ర్పించాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంపివో కుమార్, డిప్యూటీ రేంజ్ అధికారి నరేందర్, ఐకేపీ ఏపిఎం సతీష్, ఏసిడిపివో ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఏపివో చరణ్ రాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పాడిగేదెల పెంపకంపై శిక్షణ

చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో పాడిగేదెల పెంపకంపై మహిళలకు శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా మహిళలకు పాడిగేదెల కొనుగోలు కోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగాల దయాకర్, పాల్గొని సభ్యులకు శిక్షణను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిగేదెల కొనుగోలు కోసం మహిళా సంఘ సభ్యులకు బ్యాంకు ద్వారా గానీ స్త్రీనిధి ద్వారా గాని, సిఐఎఫ్ ద్వారా గాని ఎటువంటి సబ్సిడీ లేకుండా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టడంలో ముఖ్య ఉద్దేశం పాల ఉత్పత్తిని పెంచడం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యమన్నారు. ఈ రెండు అంశాలను దృష్టిలో పెట్టుకొని ఇక్కడి ప్రాంత గేదెలు కాకుండా బయట



నుండి మాత్రమే గేదెలు కొనుగోలు చేసుకోవాలని లబ్ధిదారులను కోరడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మంజీలాల్, ఈసీ కిషోర్, ఏపీఎం ఈశ్వర్, అగ్రికల్చర్ ఏఏవో స్మిత, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, మంజుల, సుజాత, శ్రీలత, శ్రీనిధి మేనేజర్ ఫిర్దోష్, వివిధ గ్రామాల లబ్ధిదారులు, వివోఏలు పాల్గొన్నారు.

# రెవిన్యూ ఉద్యోగులను సన్మానించిన బట్టు సాంబయ్య

నల్లబెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ తహసీల్దార్ ఆనబోయిన రాజేష్‌ఖన్నా, మండల గిర్దావర్ కార్తిక్‌లను ఘనంగా శాలువాతో సన్మానించి మిఠాయిలను తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ నల్లబెల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ తహసీల్దార్, మండల గిర్దావర్‌లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలని రెవిన్యూ సమస్యలను పరిష్కరించడంలో ముందు వరుసలో ఉంటూ ఉత్తమ సేవలందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు బొమ్మకంటి అనల్, సీనియర్ నాయకులు ఎండి. సలీం, మండల గిర్దావర్, రాజేంద్రప్రసాద్, జూనియర్ సహాయకులు, లక్ష్మీనారాయణ, గండు ప్రవీణ్, ధరావత్ కల్పన, రికార్డు సహాయకులు, అశ్విని, గోపి, వీరభద్రం, ఆఫీస్ సబార్డినేట్ సమ్మయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవార్త



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను, ఓపీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. గర్భవతుల నమోదును వంద శాతం పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తలు జ్వరాల, గర్భవతులు, చిన్న పిల్లల టీకాలపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు అధికంగా అయ్యే విధంగా చూడాలన్నారు. కలుషిత నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్‌ఎన్ మనోజ, స్టాఫ్‌నర్సు సబిత, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఫార్మసిస్టు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో పంచాయతీ కార్యదర్శికి సన్మానం

చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామ నూతన పంచాయతీ కార్యదర్శి డి.కృష్ణంరాజుని కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఇటీవల బదిలీపై గ్రామానికి రావడంతో సంస్థ సభ్యులు కార్యదర్శిని శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం వారికి గ్రామంలో ఉన్నటువంటి సమస్యల గురించి వినతిపత్రం అందించారు. ప్రధానంగా వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు(జ్వరం, డెంగ్యూ, మలేరియా) వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి గ్రామంలో వాడవాడకు దోమల మందు పిచికారి చేయించి పచ్చదనం పరిశుభ్రత ఉండేలా గ్రామాన్ని ఆదర్శంగా నిలబెట్టాలని వారు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండి బాష్మియా, కార్యదర్శి పరికి మధుకర్, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, కోశాధికారి హనుమాండ్ల రాజేందర్, కమిటీ సభ్యులు సమ్మెట కృష్ణ, గుల్లపల్లి మధు, ఉడుగుల దీక్షిత సారంగం, ఎండి ఖాదర్తతదితరులు పాల్గొన్నారు.

# పాడిపశువుల పెంపకంపై శిక్షణ

ఖానాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త

మండలంలోని స్థానిక ఐకేపీ కార్యాలయంలో మహిళా శక్తి ప్రోగ్రాంలో భాగంగా పాడిపశువుల పెంపకం దారుల లబ్ధిదారులందరికి వాటి నిర్వాహణ నిమిత్తము శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడి అనిమల్ హస్బండ్రీ బి.ఎస్‌రెడ్డి మాట్లాడుతూ పశువుల నిర్వహణలో ప్రధాన పాత్ర వాటికి పెట్టే మేతతో ఉంటుందని 70 శాతం పచ్చగడ్డి 30 శాతం ఎండు గడ్డిని పెడుతూ ఉంటే పాల దిగుబడి అధికంగా వస్తుందని చెప్పారు. అలాగే ముర్రా, గ్రేడ్ ముర్రా జాతుల గేదెలు అధికంగా పాల దిగుబడినిస్తాయని చెప్పారు. పశువులకు వచ్చే వ్యాధుల గురించి మాట్లాడుతూ వాటికి తప్పనిసరిగా అన్ని రకాల వ్యాక్సిన్ చేయించాలన్నారు. అలాగే అవి ఎదకు వచ్చిన సమయంలో లోకల్ దున్నలచే క్రాసిగ్ చేయించకుండా ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ చేయిస్తే మంచి గేదె దూడలు పుడుతాయని తద్వారా మంచి సంతతి తయారువుతుందని తెలిపారు. అలా పాల దిగుబడి బాగా వస్తుందని



తెలిపారు. పశువులలో ఆవుల విషయానికొస్తే జెర్సీ క్రాస్ బ్రీడ్ మంచిదని, వీటి ద్వారా అధికంగా పాల దిగుబడి వస్తుందని చెప్పారు. పై సూచనలు పాటించి పాడి పశువుల లబ్ధిదారులందరు ఆర్థికంగా ఎదగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సరిత, వెటర్నరీ డాక్టర్ శ్రీలోఖ్య, ఎపిఎం సుధాకర్, సిపిలు నూరున్నిసా, కరుణ, నర్సయ్య, లబ్ధిదారులందరు పాల్గొన్నారు.

# మందకృష్ణకు పాలాభిషేకం

నెక్కొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు.గత 34ఏళ్లుగా ఎబీసీడీ వర్గీకరణ కోసం నిర్విరామంగా కృషి చేసి సుప్రీంకోరుకట ఎబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మందకృష్ణ మాదిగ ఫోటోకు పాలాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వర్గీకరణ కోసం సుదీర్ఘకాలం పాటు మందకృష్ణఅనేక రూపాల్లో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు.ఎంతో మంది ముఖ్యమంత్రులు ప్రధాన మంత్రులతో అనేక రకాలుగా చర్చలు జరిపి నేడు ఒక కార్యరూపం దాల్చే విధంగా కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు పొలిశెట్టి కిషన్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మునిగె ప్రభాకర్, టౌన్ మాజీ అధ్యక్షులు కందిక శ్రీనివాస్, జిల్లా నాయకులు కందిక మాణిక్యం, ఈదునూరి ప్రభాకర్, మందులు పరమాత్మ, తాటికాయల యాకయ్య, మండల నాయకులు కందిక వెంకన్న, తడుగుల జనార్ధన్, కొమ్ము కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక స్థలం కబ్జాపై విచారణ చేపట్టాలి

చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



స్మశాన వాటిక స్థలం కబ్జాపై అధికారులు విచారణ చేపట్టి బాధ్యతలపై చర్యలు తీసుకోవాలని మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పలువురు దళితులు పేర్కొన్నారు. గ్రామ పరిధిలో నర్సంపేట రోడ్డుకు గల పంచరాయి భూమి సర్వే నెంబర్ 115, 116, 117 గలది గత కొన్ని సంవత్స రాల నుండి గ్రామ హరిజనులు స్మశాన వాటికకు వాడు కుంటున్నారు. ఇట్టి భూమి సుమారు రెండు ఎకరాలు కలదు ఈ భూమి కొంత రోడ్డు వెడల్పులో పోగా సుమారు ఎకరం పైన ఉన్నటువంటి భూమిని గ్రామస్తుడైన బోయిన నాగరాజు ఆక్రమించాడన్నారు. ఇట్టి భూమిని సర్వే చేసి దళితుల స్మశాన వాటిక కొరకు కేటాయించాలన్నారు. ఈ మేరకు శుక్రవారం గ్రామ హరిజన కుల అధ్యక్షుడు చిలక స్వామి, చిలపాక మొగిళి, కుల పెద్దలు, నవీన్ల బాబు, బొమ్మెర కొమ్మాలు, చిలపాక యాకయ్య, మల్లయ్య, బరుపట్ల వీరేశం, మేకల బిక్షపతి, పులి సాంబయ్య, మేకల స్వామి, బొమ్మెరి రవీందర్ మరికొంత మంది యువకులు ఆక్రమణకు గురి అయిన స్థలమును పరిశీలించారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టి న్యాయం చేయాల్సిందిగా తహసీల్దార్‌ను అభ్యర్థించినారు.

# బీసీ హాస్టల్‌లో ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవార్త



మండల కేంద్రం బీసీ హాస్టల్‌లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 40మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌రాజ్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ వర్షాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. అనంతరం విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, ఏఎన్ఎం సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**-శ్రమదాన కార్యక్రమాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలి...**

**-స్వచదనం-పచ్చదనం కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాసరచన, ప్రసంగ పోటీలు నిర్వహించాలి...**

**-స్వచదనం-పచ్చదనం కార్యక్రమాలు నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



స్వచ్ఛదనం-పచ్ఛదనం 5 రోజుల కార్యక్రమాల షెడ్యూల్ ప్రకటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. స్వచదనం పచ్ఛదనం కార్యక్రమంలో గ్రామాలు, వార్డులను జల్లెడ పట్టి వ్యర్థాలు తొలిగించి పరిశుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఈ నెల 5వ తేది నుండి 9వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాలు నిర్వహణపై శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి పంచాయతీ రాజ్, వైద్య, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిడవోలు, ఎంపివోలు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమం నిర్వహణపై వ్యాస రచన, వకృత్య పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయాలని సూచించారు.ప్రతి రోజు విద్యార్థులకు ఈ కార్యక్రమం నిర్వహణపై ప్రార్థనా సమయంలో విద్యార్థులు వివరించి తద్వారా సమాచారం ప్రతి ఇంటికి చేరే విధంగా అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో ఈ నెల 5వ తేది నుంచి ఈ నెల 9 వరకు స్వచ్ఛదనం..పచ్ఛదనం పేరిట పారిశుధ్యం, వైద్య సేవలు, మంచినీటి ట్యాంకులు క్లీనింగ్ చేయుట, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయుట, పచ్ఛదనం పెంపుకు మొక్కలు నాటడ, జ్వర నియంత్రణ చర్యలు తదితర కార్యక్రమాలు నిర్వహిొంచనున్నట్లు ఆయన తెలిపారు. సీజన్ వ్యాధులు ప్రబలే కాలమని అందువల్ల పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టేందుకు ప్రజలకు పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని ఆయన తెలిపారు. స్వచ్ఛందనం పచ్ఛదనం కార్యక్రమాలు నిర్వహణకు గ్రామ, మున్సిపాల్ వార్డుల స్థాయిలో టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకం, పారిశుద్ధ్యం చర్యలు చేపట్టాలని సూచించారు. 5వ తేది నుండి 9వ తేది వరకు నిర్వహించనున్న స్వచదనం-పచ్ఛదనం కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ:- 5వ తేదిన చేపట్టాల్సిన పనులు గ్రామలు, పట్టణాల్లో ప్రజలు, మహిలా సంఘాలు, యువత, ప్రముఖులతో కార్యక్రమం నిర్వహణ యొక్క ప్రాధాన్యతను తెలియజేయుటకు పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. గ్రామ, మున్సిపల్ స్థాయిలో ప్రతి ఇంటి నుండి వ్యర్థాలు సేకరించుట, అట్టి వ్యర్థాలతో వర్మి కంపోస్టు ఎరువులు తయారు చేయాలి తెలిపారు. పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రదేశాలను శుభ్రపరచాలని స్పష్టం చేశారు. చెత్త సేకరణ వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టం అమర్చాలని తెలిపారు. మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి మరుగుదొడ్లు మంజూరు చేయాలని అన్నారు. 6వ తేది రెండోరోజు తాగునీటి ట్యాంకులు శుభ్రపరుచుట, క్లోరినేష్ నిర్వహించేలా చైతన్యపరచాలని, క్లోరినేషన్ కిట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. మంచినీటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఇంకుడు గుంతలు లేని ఇళ్లన గుర్తించి, ఇంకుడు గుంతలు నిర్మించు కునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాగునీటి చెరువులు, కుంటలు కలుషితం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. 7వ తేది మూడో రోజు:- మురుగుకాల్వలు పూడిక తీయుట, వర్షపు, మురుగునీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీల్లోకి మళ్లించా లన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, రోడ్లపై గుంతలను మట్టితో పూడ్చి రోలింగ్ చేయాలన్నారు. తాగునీటి చేతిపంపులు, మురుగుకాల్వల్లో నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. 8వ తేది నాలగో రోజు :-వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా, డయేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, గ్రామాల్లో జ్వర సర్వే నిర్వహించాలని, జ్వరంతో బాధపడుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి అయిల్ బాల్స్, గంభూషియా చేపలు వేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో యానిమేషన్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్ వినియోగంలోకి తేవాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు.9వ తేదిన చివరి రోజు నిర్వహించాల్సిన కార్యక్రమాలు:- మంగళ, శుక్రవారాలను డ్రైడేలుగా పాటించుటపై అవగాహన కల్పించాలని అన్నారు. పంచాయతీ,మున్సిపల్ వార్డుల్లో శిథిలావస్థకు చేరిన భవనాలకు గుర్తించి తొలగించాలన్నారు. రోడ్ల పక్కన ఎండిపోయిన చెట్లను తొలగించి అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టి మొక్కలు నాటాలని తెలిపారు. ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహణ నివేదికలు అందజేయాలని ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం చేపట్టక ముందు చేపట్టిన తరువాత వచ్చిన మార్పుపై డాక్యూమెంట్ తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణ రావు, సిపిఓ శామ్యూల్, డిఆర్డిఓ నరేష్, వైద్యాధికారి డా. మదుసూదన్, పీఆర్ ఈఈ దిలీప్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర రావు, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనం చిన్నారుల మధ్య కలెక్టర్ జన్మదిన వేడుకలు

**- చిన్నారులతో కలిసి కేక్‌కట్‌చేసిన కలెక్టర్**

*జనగామ టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త :*



జిల్లా బాస్ అయిన కలెక్టర్ చిన్నారుల మధ్య చేరి జన్మదిన వేడుకలను జరుపుకోవడంతో పిల్లలు ఆనందం వ్యక్తంచేసిన సంఘటన జనగామ పట్టణంలోని బాలసదనంలో నెలకొంది. మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడే బాలసదనం ఆశ్రమంలోని పిల్లలతో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తన జన్మదిన వేడుకలను వారి మధ్య ఆహ్లాదంగా జరుపుకున్నారు. ఈప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని కలెక్టర్ చిన్నారులతో కలిసి కేక్ కట్‌చేశారు. అనంతరం బాలసదనం చిన్నారులను కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి వారితో ఉత్సాహంగా సమయాన్ని కేటాయించారు. ఈసందర్భంగా పిల్లలందరికి స్నాక్స్‌ను అందచేశారు. ఈసందర్భంగా బాలసదనంలోని పిల్లలు అందరూ కూడా కలెక్టర్‌తో సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి జె.జయంతి, చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ ఉప్పలయ్య, సభ్యులు కవిత, శ్రీలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎల్.రవికాంత్, సంబంధిత సిబ్బంది, బాలసదనం సూపరింటెండెంట్ వేరొనికా, హోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వాహనాల తనఖీ

*ఇనుగుర్తి,ఆగష్టు 2, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజు శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..కేంద్రప్రభుత్వం వాహానాలపై నూతన చట్టాలను తీసుకొచ్చిందన్నారు. వాహానదారులకు లైసున్సుతోపాటు సరియైన పత్రాలు ఉంటేనె వాహానాలను రొడ్లపై తీసుకరావాలని,లేనియెడల భారీగా జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త*



భూపాలపల్లి నియోజక వర్గంలో ఆగస్టు 03న తెలంగాణ రాష్ట్ర మంత్రులు పర్యటిస్తున్నందున విజయవంతం చేయాలని ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు కోరారు. నియో జక వర్గ పర్యటనలో భాగంగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎంపి కడియం కావ్య, ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి హాజరవుతున్నందున వారి పర్యటన విజయ వంతం చేయాలన్నారు. ఉదయం 10 గంటలకు గణపురం మండలం లోని గాంధీనగర్ గుట్టలలో 60 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన డ్రగ్ స్టోరేజ్ రూం, డాక్టర్స్ క్యాంటీన్‌లను మంత్రులు ప్రారంభించటం జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించటం జరుగుతుందని, ఈ మంత్రుల పర్యటన సందర్భంగా పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతి నిధులు సకాలంలో హాజరు కావాలని గండ్ర సత్యనారాయణరావు కోరారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

**-బాలలతో పనిచేయిస్తే కఠిన చర్యలు**

**-బాలలతో వెట్టిచాకిరి చేయిస్తున్న యాజమాన్యంపై కేసులు**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,ఆగస్టు2,ప్రభాతవార్త*



నేటి బాలలే రేపటి పౌరులని బాలలతో పనిచేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహబూ బాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాం నాథ్‌కేకన్ అన్నారు. శుక్రవారం వారు మాట్లా డుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ వివిధ శాఖల సహకారంతో ప్రతి ఏటా జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్య క్రమాలు నిర్వహించి బాలకార్మికులకు విముక్తి కల్పించడం జరుగు తుంద న్నారు. ఇందులో భాగంగా ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ ద్వారా జిల్లా అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య నేతృత్వంలో 20మంది బాలలకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. వారిని సిడబ్ల్యూసి, డిసిపివోలకు అప్పగించడం జరిగిందన్నారు. బాలలను కార్మికులుగా పెట్టుకున్న మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల్లో బాలకార్మిక వ్యవస్థ ఒకటని 5నుండి14 సంవత్సరాల లోపు పిల్లలు ఎవరైనా బాలకార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లే అన్నారు. పరిశ్రమలు, వ్యవసాయం, ఇటుకబట్టీలు, నిర్మాణరంగం, కర్మాగారాలలో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారని వారికి సరైన విద్య లేక పోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయన్నారు. పెద్దవారు అయ్యాక ఉపాధి దొరుకకపోవడంతో నేరాలకు పాల్పడుతున్నారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని చిన్నారులే దేశ ప్రగతికి సోపానాలు అన్నారు.బాలకార్మిక వ్యవస్థ చిట్టి చేతులను చిత్రహింసలు పెడుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100కి గాని, చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రీ నెంబర్ 1098కు సమాచారం అందించాలని తెలిపారు.

## కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

*నెల్లికుదురు,ఆగష్టు 2, ప్రభాతవార్త*

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరమని,తల్లిపాల ఆవకశ్యతను తెలిపేందుకుగాను మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మండలంలోని నెల్లికుదురు సెక్టార్ సూఫర్‌వైజర్ నాగమణి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....ప్రభుత్వ ఆదేశాల మేరకు స్త్రీ శిశుసంక్షేమశాఖ ఆగష్టు 1నుండి7వరకు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు బాలింతలకు వారం రోజులపాటు శిశువులకు తల్లిపాల ఆవశ్యతపై చైతన్యం కల్పిస్తున్నామన్నారు.కాగ శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు ఐ పద్మ,కె పద్మ,ఎం విజయ,ఎం పద్మ,టి జ్యోతి,కె మాదవిలు తమతమ అంగన్‌వాడీ పరిధిల్లోని చిన్నపిల్లల తల్లులకు తల్లిపాల విశిష్టతను తెలుపుతూ గృహ సందర్శన కార్యక్రమంతో అవగాహాణ కల్పించారు.ఈ కార్యక్రమంలో అశాలు తదితరులు పాల్గొన్నారు.



# తీగరాజుపల్లి భూకబ్జాల కథ కంచికేనా...?

మొదటి పేజీ తరువాయి

కోకొల్లలు తాజాగా వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలోని ఎన్‌టిఆర్, శివాజీ చౌరస్తాలో గల గ్రామ కూడలిలోని కోట్ల రూపాయల విలువైన గ్రామకంట్ల భూములను కబ్జాచేసి యదేచ్ఛగా ప్లాట్లుగా మార్చి అమ్ముకున్నప్పటికి అటు రెవిన్యూ అధికారులు ఇటు గ్రామ మాజీ సర్పంచ్‌లు గుమ్మున ఉన్నారు. తాజాగా గత డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ గద్దెనెక్కడం తెలిసిందే. గత పది సంత్సరాల భూకబ్జాలను వెలికి తీస్తామని చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు ఎమ్మెల్యేలు పదే పదే ప్రజలకు చెబుతున్నప్పటికి ఇంకా అధికారులు మాత్రం గులాభి నేతలు చేసినా భూకబ్జాలను ప్రోత్సహిస్తున్నరన్న విమర్శలు తలెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే. తీగరాజుపల్లి గ్రామ కూడలిలోని సర్వే నెంబర్ 563లో ప్రభుత్వ గ్రామకంట్ల భూమి 1 ఎకరా 26 గుంటలు ఉండగా అట్టి భూమి ధర ఒక గుంటాకు 20లక్షలకు పైగా పలుకుతుంది. కాగా గ్రామానికి చెందిన ఓ బిఆర్ఎస్ మండల నేతల మాజీ ఎంపిపి చొల్లేటి వీరాచారి గ్రామంలో ఉన్న పెద్దలను మచ్చిక చేసుకొని మాజీ సర్పంచ్‌లకు ముడుపులు ఇచ్చి రెవిన్యూ అధికారులకు, గ్రామ కార్యదర్శికి తాయిలాలు ఇచ్చి సుమారు 10 గుంటల భూమికి పైగా కబ్జా చేశారు. అట్టి భూమిని 3గుంటల చొప్పున ముగ్గురికి అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన గ్రామస్తులను నాడు ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులను మాజీ ఎమ్మెల్యే షాడో ఎమ్మెల్యే ఓ మండల నేత సహకారంతో రూపాలు రెండు కోట్ల భూమిని అమ్మినా నాటి మాజీ సర్పంచ్ భర్త, రెవిన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శి చూసి చూడనట్లు కబ్జాలను ప్రోత్సహించారని తీగరాజుపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**-గ్రామంలో నాడు... నేడు వాళ్లదే రాజ్యం...**



కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ 9గుంటలే కాక సుమారు 15 గుంటలకు పైగా భూకబ్జా చేసి ఇండ్లను సైతం నిర్మించుకున్నారు. నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి తీగరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కబ్జాల విషయాన్ని ఎమ్మెల్యే రేవూరి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే రేవూరి వెంటనే నాటి వరంగల్ జిల్లా కలెక్ట్ ప్రావీణ్యకు, ఆర్డీవోకు, సంగెం మండల ఎంఆర్వోలకు ప్రభుత్వ భూమిని సర్వే చేయించాలని ఆదేశాలివ్వగా అప్పటి నిమ్మకు నీరెత్తినట్లు ఉన్న సంగెం రెవిన్యూ అధికారులు స్పందించి సర్వే చేయగా కబ్జాకు గురైన భూములు, కొన్ని ఇండ్లు షెడ్లు సైతం తీగరాజుపల్లి గ్రామకంట్ల భూములే అని తేలింది. కాగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి వాటిని తొలగించాలని ఆదేశించినప్పటికి బిఆర్ఎస్ కబ్జాదారులకు ఇప్పటి వరకు ఎలాంటి నోటీసులు సైతం ఇవ్వలేదు. ప్రభుత్వ



భూమిని కొన్న ప్రైవేటు వ్యక్తులకు సైతం నోటీసులు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు ఉలుకు లేదు. పలుకు లేదు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు, మండల నేతలు ఎమ్మెల్యే రేవూరికి మొర పెట్టుకోగా ఎమ్మెల్యే రేవూరి ఆదేశాలను సైతం అధికారులు లెక్కచేయడం లేదన్న విమర్శలు తలెత్తుతున్నాయి. గ్రామ సెక్రటరి, మాజీ సర్పంచ్ భర్త, రెవిన్యూ అధికారులకు సంబంధిత భూకబ్జాదారుడు ముడుపులు చెల్లించినట్లు తెలుస్తోంది. భూకబ్జాలను కూకటి వేళ్లతో పెకిలిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు చెబుతున్నప్పటికి యదాతదంగా సంగెం మండలంలోని గ్రామాల్లో గులాభి నేతలదే అధికారుల వద్ద పై చేయా అనే



సందేహాలు సంగెం మండలంలో వెలువడుతున్నాయి. ఇటీవలనే రెవిన్యూ అధికారులు భూకబ్జాదారునికి తొందగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచనలు ఇవ్వగా పక్కా ఇంటి బై నెంబర్‌తో కబ్జాకు పాల్పడిన గులాభి పార్టీ మాజీ ఎంపిపి 9గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుటకు యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా తీగరాజుపల్లి గ్రామ పౌరులు, కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే రేవూరి సూచనలతో కొత్తవాడ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో వినతిపత్రం సైతం అందజేశారు. కాగా అది పరిశీలించిన వరంగల్ కొత్తవాడ సబ్ రిజిస్టర్ అధికారి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను పక్కకు పెట్టినట్లు తెలుస్తోంది. తీగరాజుపల్లి గ్రామస్తుల కోరిక మేరకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అట్టి కబ్జాభూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశించినప్పటికి ఆరు నెలలైనా ఇప్పటి వరకు తీగరాజుపల్లి గ్రామ కార్యదర్శి, రెవిన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పట్ల తీగరాజుపల్లి గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తీగరాజుపల్లి విలువైన గ్రామకంట్ల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్‌కు, రెవిన్యూ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వరంగల్ వార్త

## బిల్లుల కోసం నిరసనలో పాల్గొన్న మాజీ సర్పంచ్‌లు

నడికూడ,ప్రభాతవార్త: .



సర్పంచ్‌ల బిల్లుల కోసం గాంధీ మార్గంలో సచివాలయం ముందు నిరసనలో పాల్గొన్న మమ్మల్ని తీవ్రవాదుల్లా అరెస్టు చేయడం జరిగిందని నడికూడ మండల మాజీ సర్పంచ్‌లు అన్నారు.సర్పంచ్‌ల నిరసనలో భాగంగా నడికూడ మండల మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో మండల పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఊర రవిందర్‌రావు, పాలకుర్తి సదానందం,రావుల రాజిరెడ్డి,బొట్ల సంధ్య రవిలు నిరసనలో పాల్గొన్నారు.గత ఐదు సంవత్సరాలుగా అప్పులు తెచ్చి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేశామని అన్నారు.ఇన్ని చేసిన పాపానికి అక్రమ అరెసులు చేసి పోలీస్టేషన్‌లో పెట్టడం జరిగిందని ఇపుడున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం తప్ప కనీసం గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని వారు అన్నారు.

## ఎస్సీ,ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

పాలకుర్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇవ్వడంపట్ల తెలంగాణ గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ హర్షం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో ప్రభుత్వ ఉద్యోగ విద్యారంగాలలో రిజర్వేషన్ల ఫలాలు అందరి కులాలకు న్యాయం జరుగు తుందని భావిస్తున్నామన్నారు. ఎసీనకులాలను ఏబీసీడీలుగా వర్గీకరించి విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ మాదిగలు మూడు దశాబ్దాల పాటు వివిధ రకాలుగా పోరాడి విజయం సాధించారన్నారు. ఈ స్ఫూర్తితో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల వాటాకోసం పోరాటం మరింత ఉధృతం చేస్తామని, ఎవరు ఎంత ఉంటే వారికి అంత వాటా అనే సామాజిక న్యాయ సూత్రం ప్రజల్లోకి తీసుకెళ్తాం అన్నారు. మాదిగ దండోర ఉద్యమం మాకు స్ఫూర్తి ఆదర్శం అన్నారు.

# దర్జాగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు

## -షెడ్ల నిర్మాణాలతో వ్యాపారాలు

పరకాల-ప్రభాతవార్త:

వాణిజ్య వ్యాపార కేంద్రాలకు నిలయం పరకాల.నిత్యం అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం.బస్ స్టేషన్‌కు అనుసంధానమైన రోడ్డు ప్రాంతాలలో అన్ని రకాల సామగ్రి కోసం వేల మంది వినియోగదారులు, విద్యార్థులు, వ్యాపారాలు వివిధ వాటికోసం రోజు వస్తూ పోతూ ఉంటారు.అలాంటి ఈ ప్రాంతంలో వాహనదారులు వాహనాలను నిలపలేని పరిస్థితి,పాదాచారులు నడవలేని దుస్థితి నెలకొంది.పట్టణంలో దుకాణి యజమానులు వారి వ్యాపారం కోసం ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకున్నారు.దీంతో పాదాచారులు నడవలేని దుస్థితి నెలకొంది.అసలే అంతంత మాత్రానా ఉండే రోడ్లు..ఆపై ఫుట్‌పాత్‌ల ఆక్రమణతో తరుచూ ట్రాఫిక్ సమస్యలతో పాటు పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.పట్టణంలో ప్రధాన రహ దారులకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురవు తున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.ప్రధాన రహదారులకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుని వ్యాపారలు కొనసాగించడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.బస్టాండ్ చౌరస్తా, వెల్లంపల్లి, రోడ్డు, జయ టాకీస్ రోడ్, హుజురాబాద్ రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో దర్జాగా ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.ఫుట్‌పాత్‌లు పాదాచారుల రాకపోకల కోసం కేటాయిస్తారు. అయితే ఈ ఫుట్ పాత్ స్థలాల్లో తత్కాలికంగా చిరు వ్యాపారులను ప్రారంభిస్తూ ఏకంగా బందోబస్తుగా షెడ్లు ఏర్పాటు చేసుకొని వ్యాపార కేంద్రాలను కొనసాగిస్తున్నారు.

**ఫుట్‌పాత్ సమస్య తీరేదెలా..**

రహదారులను,ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన దుకాణాలు,ప్లెక్సీలు,తోపుడు బండ్లను వెంటనే తొలగించాలి.రోడ్డుకిరువైపులా ఫుట్‌పాత్‌లపై అనధికారంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఈ విషయంలో అధికారులు సీరియస్‌గా వ్యవహరించి పరిస్థితిని చక్కదిద్దాలి.పాదచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లను కాపాడాల్సిన బాధ్యత మున్సిపల్ శాఖది.లేకపోతే ఫుట్‌పాత్‌లు,రహదారులు మరింతగా ఆక్రమణలకు గురయ్యే అవకాశం ఉంది.ఈ సమస్యలను అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం తగదు.వారే సీరియస్‌గగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలి.లేదంటే రేపు జరగబోయే ప్రమాద పరిణామాలకు పూర్తి బాధ్యత అధికారులే వహించాల్సి ఉంటుంది.

**అంబులెన్స్ కూడా వెళ్లలేని అధ్వాన్న పరిస్థితి...**

ట్రాఫిక్ సమస్యకు సంబంధించి పరకాలలో మాత్రం దేవుడు దిగి వచ్చినా పరిస్థితులు మారే అవకాశాలు కన్పించటం లేదు.ఫుట్‌పాత్ కబ్జాతో పాటు సగం రోడ్డును వ్యాపార సంస్థలు.తోపుడు బండ్లు కబ్జా చేసుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నందున అత్యవసర పరిస్థితుల్లో కనీసం 108, 104 వంటి అంబులెన్‌లు కూడా ముందుకు కదలని పరిస్థితులు నెలకొన్నాయి.ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు ఎక్కడ చూసినా పాదచారులు రాకపోకలు సాగించాల్సిన ఫుట్‌పాత్‌లు కబ్జాల పాలై కన్పిస్తున్నాయి.అంతేగాక ప్రధాన రహదారిని సైతం కబ్జా చేసి కొందరు వ్యాపారులు షాపులను నిర్మించుకున్నా కనీసం వారిని ప్రశ్నించేందుకు పురపాలక సంఘం అదికారులు గానీ,పోలీసులు గానీ ముందుకు రావడం లేదు.పోలీసులు ఫుట్‌పాత్‌లు,రోడ్ల కబ్జా పాలవుతున్నా చూసిచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.ట్రాఫిక్‌పై స్థానికుల్లో నెలకొన్న అవగాహన రాహిత్యం,పోలీసు ఉన్నతాధికరుల నిర్లక్ష్యమే ఫుట్‌పాత్‌ల కనుమరుగుకు కారణం.పరకాల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్దం చేసిన సర్కార్ ఫుట్‌పాత్‌ల పరిరక్షణపై కూడా దృష్టి సారించాలని పాదచారులు కోరుతున్నారు.



# రిజర్వాయర్ పనులు పూర్తిచేయాలని బీజేపీ డిమాండ్

**పాలకుర్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**



పాలకుర్తి రిజర్వాయర్ రీటెండర్ వేసి 370కోట్లనుంచి 470కోట్ల వరకు చేశారని బీజేపీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి లేగ రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. మండలకేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో లేగ రామ్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పదేళ్లనుంచి పాలకుర్తి రిజర్వాయర్ పనులు పూర్తికాకపోవడం ప్రభుత్వాల పనితీరుపై ప్రజలు అసహానం వ్యక్తంచేస్తున్నారని, ఇప్పటికే 30కిలోమీటర్ల కాలువ పనులు చేశారని ఎమ్మెల్యే చెప్పడం అవి ఎక్కడ చేశారో ప్రజలకు నిరూపణ చేయాలన్నారు. గెలిచి వందరోజులు గడుస్తున్నా ఎన్నికల వాగ్ధానాలు ఒక్కటి కూడా పూర్తి చేయకపోవడం ఎమ్మెల్యేకు చెల్లుతుందన్నారు. పాలకుర్తి మండలంలో ఉన్న 50పడకల ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా మారుస్తామని, తొర్రూరు మండలంలోని 30పడకల ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా మారుస్తామని, పాలకుర్తి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుచేస్తామని ఎన్నికల్లో చెప్పారని, నిరుపేదలకు ఇల్లు ఇస్తామని తెలిపారన్నారు. ఎన్నికల్లో గెలిచాక ఇండ్లు ఇవ్వకుండా ఇంట్లో ఉన్నవారిని వెళ్లగొడుతున్నారని, చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణం పూర్తిచేస్తామని కొడకండ్ల మండలంలోని మినీ టెక్స్‌టైల్ పార్కు నిర్మిస్తామని ప్రగల్భాలు పలికారని, చిత్తశుద్ధి ఉంటే వందరోజుల్లో మీరు అన్న పనులన్నీ ఇప్పటికైనా పూర్తి చేయాలని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు దొంగరి మహేందర్, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్, మండల అధ్యక్షుడు దుంపల సంపత్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, కొడకండ్ల మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్, దేవరుప్పుల మండల అధ్యక్షులు కాసాని సత్తయ్య, మండ లప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, మారం రవి, వేల్పుల దేవరాజ్, కదుదల నిరంజన్, ఉపాధ్యక్షులు కమ్మగాని నగేష్, ఈర్లరాజు, మండల కార్యదర్శులు గుగ్గిళ్ల ముక్కదం, సురేష్, ఎస్టీమోర్చ అధ్యక్షులు లకావత్‌రవి, బీజేవైఎం నాయకులు బత్తోజు శ్రావణ్, సోషల్‌మీడియా కన్వీనర్ ప్రవీన్ పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**బచ్చన్నపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :**



ఎస్సీ వర్గీకరణ కావాలని గత 30ఏళ్లుగా చేస్తున్న ఉద్యమానికి ఊపిరినిస్తూ ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ అవసరమంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలనాత్మక తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అంశాలను కేంద్ర ప్రభుత్వ పరిధి నుంచి రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి తేవడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం తీర్పును స్వాగతిస్తూ వెంటనే తెలంగాణలో విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలుచేస్తామనడం శుభసూచకం అన్నారు. వర్గీకరణ వల్ల ఎస్సీ ఎస్టీ ఉపకులాలు అభివృద్ధిలోకి వస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడిగొండ శ్రీనివాస్, జంగిటి విద్యానాథ్, మసూద్, జ్యోతి, భాస్కర్, బందార క్రాంతి, జంగిటి నరేష్, గంగరబోయిన మహేందర్, ఎద్దు హరీష్, నీల రమేష్, శ్రీధర్, నెరెళ్ల రాజయ్య, శ్రీకాంత్, గుర్రపు బాలరాజు పాల్గొన్నారు.

# మందకృష్ణ పోరాటం వృథా కాలేదు

**దేవరుప్పుల, ఆగస్టు2 ప్రభాతవార్త :**

మందకృష్ణ మాదిగ పోరాటం వృధా కాలేదని, ఆయన పట్టుదల కృషి నేటి ఎస్సీ, ఎస్టీలకు ఏబీసీడీ వర్గీకరణ విజయం అని బీఆర్‌ఎస్‌పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలకేంద్రంలో మాదిగల ఏబీసీడీ వర్గీకరణకు సుప్రీంకోర్టు పచ్చజెండా ఊపిన సందర్భంగా హర్షం వ్యక్తంచేస్తూ మందకృష్ణమాదిగ చిత్రపటానికి మాచర్ల బాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, మండల సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య, జేరిపోతుల సాయిలు, మేడ సోమనర్సయ్య, కత్తుల సుధాకర్, భాషిపాక సోమయ్య, చింత యాదగిరి, భాషిపాక అబ్బయ్య, జోగు ఐలుమల్లు, గోపాల్‌దాస్, మల్లేశ్, ఉప్పుల రవి, జోగు వీరస్వామి, గుండెరమేష్, వంగాల యాకన్న, చింత ఇస్తారి, చుక్కసోమయ్య, తోకలరాజు,శేఖర్, జోగు కొమురయ్య, జోగు సుదర్శన్, చింత ఉపేందర్, ఉప్పుల హరిచంద్రు, చింత నరేష్, ఉప్పుల సామ్రాట్, జోగు ప్రదీప్, జోగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

**బచ్చన్నపేట, ఆగస్టు2 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలకేంద్రంలో ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జి పాకాల కుమారస్వామి ఆధ్వర్యంలో సుప్రింకోర్టు తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో 30ఏళ్ల పోరాటాన్ని, ఆరు దశాబ్ధాల మాదిగ జాతి ఆకాంక్షను నెరవేర్చిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈవిజయం మాదిగల విజయంగా, అమరవీరుల విజయంగా ఉద్యమానికి సహకరించిన అన్నివర్గాల ప్రజల విజయంగా భావిస్తూ ఉద్యమానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం బచ్చన్నపేట మాజీ మండల అధ్యక్షులు గిద్దల రమేష్ పాల్గొని 30ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పనిచేసిన ప్రతీ ఎమ్మార్పీఎస్ నాయకుడిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్, సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు, నల్ల అంజయ్య, అల్వాల స్వామి, మాజీ ఎంపీటీసీ అల్వాల ఎల్లయ్య, గంధమల్ల కిష్టయ్య, వేచరిని వెంకటేశ్, అల్వాల అజయ్, ఆర్.కిషన్, కర్రె శ్రీనివాసన, ఎర్రోళ్ల రాజు, గిద్దల కనకయ్య, బొట్టు గణేష్, మేడి రాజు, ఎర్రోళ్ల యాదయ్య శ్రీపతి యాదగిరి, దేవయ్య, నల్ల శ్రావణ్‌కుమార్, చల్లపురం శ్రీకాంత్, కర్రె నరేష్, మహేందర్, భిక్షపతి, యాదగిరి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నేడు కేజీబీవీ డ్యూయల్ డెస్కులు బహుకరణ

**పాలకుర్తి, ఆగస్టు2 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలో మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కస్తూర్బా గురుకుల పాఠశాలలో డ్యూయల్ డెస్కులు, మండలంలోని ప్రభుత్వ స్కూళ్లో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు అలాగే జిల్లాలోని కేజీబీవీల మొదటి ర్యాంక్ వచ్చిన వారికి మొత్తం 30మందికి మెరిట్ అవార్డులను అందించడం జరుగుతుందని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ తెలిపారు.

# పెద్దంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**రేగొండ, ఆగస్టు 02, ప్రభాతవార్త**

మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో స్థానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఉచిత వైదయ శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ విష్ణువర్ధన్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపించారు. బిపి, షుగర్ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. సుమారు వందమందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిలువకుండా చూడాలని తెలిపారు. ఈ శిబిరంలో సిహెచ్‌ఓ లింగారెడ్డి, ఏఎన్‌ఎం యదలక్ష్మి, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.



## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# అంగన్వాడీ తల్లిపాల వారోత్సవాలు

**తరిగొప్పుల, ఆగస్టు 2 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీని అంగన్వాడీ సూపర్‌వైజర్ రంగమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో సూపర్‌వైజర్ మాట్లాడుతూ బిడ్డపుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని, ముర్రుపాలు పట్టించడం ద్వారా పిల్లలకు వ్యాధులు రావని, పాలలో కెరోటిన్ పదార్థం ఉండటం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ప్రతీ తల్లిబిడ్డకు పాలివ్వడం వలన రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందని, పిల్లలు పుట్టినప్పటినుంచి ఆరు నెలల వరకు ఎలాంటి ద్రవ పదార్థం పెట్టకుండా సరైన విధానంలో కూర్చుని తల్లిపాలు పట్టించాలని తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఏపీఎం విజయ, ఏఎన్‌ఎం వసంతరాణి, అంగన్వాడీ టీచర్లు గంగా, లక్ష్మి, అంజమ్మ, సంతోష, వనిత, ఆశాలు, బాలింతలు, పాల్గొన్నారు.

# పెంబర్తిలో విజయోత్సవ ర్యాలీ

**జనగామ టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త :**



ఎస్సీ వర్గీకరణ మీద మూడు దశాబ్ధాలపాటు కొట్లాడుతూ 30ఏళ్ల పోరాట పటిమకు విజయం దక్కిన సందర్భంగా శుక్రవారం పెంబర్తి గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు గోదల వంశీధర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అంశాలను కేంద్ర ప్రభుత్వ పరిధి నుంచి రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి తేవడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సంకటి రమేష్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు నీర్మాల భాస్కర్, పెంబర్తి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శాగ పృథ్వీరాజ్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు భానుచందర్, ఆత్మకూరు స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం సరైందికాదు

**బచ్చన్నపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :**



మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేసి మాజీ సర్పంచ్‌లను ఆదుకోవాలని మాజీ సర్పంచ్‌లు నరెడ్ల బాల్‌రెడ్డి, వడ్డెపల్లి మల్లారెడ్డి అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌ల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన ఛలో సెక్రెటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శాంతియుతంగా నిర్వహించబోయే కార్యక్రమాన్ని విఘాతం కలిగించడం సరైన పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా సర్పంచ్‌లను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేసిన తరువాత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో ముశినిరాజు, తాతిరెడ్డి శశిధర్‌రెడ్డి, మహ్మద్ ఆజాం, శివరాత్రి రాజనర్స్, కోనేటి స్వామి, పర్వతం మధు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# కేసిఆర్ చలువతోనే నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరి

## - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ వల్లనే నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరి అయిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన కాకతీయ మెడికల్ కళాశాలను సందర్శించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలకు పూర్తి స్థాయి అనుమతులు రావడం ఈ సంవత్సరం అడ్మీషన్లు ప్రారంభం కావడం జరుగుతుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మాజీ వైద్య ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావులు



ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉండాలనే లక్ష్యంతో వరంగల్ జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాలను వారిని ఒప్పించి నర్సంపేటకు తేవడం జరిగిందన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు వారికి ఎల్లకాలం రుణపడి ఉంటారన్నారు. ఈ సందర్భంగా ఆనాటి కలెక్టర్ కళాశాల నిర్మాణానికి భూమి ఇచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాశాల ముందు స్వీట్లు పంపిణి చేసి బాణాసంచాకాల్చి సంబరాలు నిర్వహించారు. ఆయనతో పాటు ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, టిఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అద్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పిఆర్‌టియు అధ్యక్షుడు గోనె యువరాజు, శ్రీధర్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## బాల్య వివాహాలు నిరోధించుటకు సమాజంలోకి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త




బాల్య వివాహాలు నిరోధించు టకు సమాజంలోకి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీఐ రమణమూర్తి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పోలీష్ స్టేషన్‌లో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ గర్ల్స్ అడ్వాకసీ ఆక్షన్ సహకారంతో ముద్రించిన బాల్య వివాహలను నిరోధించుడం మన బాధ్యత,బాల్య వివాహాలను నిలిపి వేయండి అని ముద్రించిన వాల్ పోస్టర్లను పట్టణ సీఐ రమణమూర్తి ఆవిష్కరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సామాజిక నేరం అని దీనిని నిరోధించుటకు సమాజంలోని ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా ఒక సామాజిక బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు,21 సంవత్సరాల లోపు మగ పిల్లలకు బాల్య వివాహాలు చేయడం బాల్య వివాహాల నిరోధక చట్టం 1996 ప్రకారం నేరం అని అలా చేస్తే చట్టపరమైన శిక్షలు,జరిమానాలు ఉంటాయని హెచ్చరించారు. స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ మైనర్ బాలబాలికలకు ఎక్కడ బాల్య వివాహ ప్రయత్నాలు ఎవ్వరు చేసినా వెంటనే పోలీస్ 100 మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098టోల్ ఫ్రీ నంబర్స్‌కి సమాచారం అందించి బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానం

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

నర్సంపేట ప్రాజెక్టు లక్నపలిల్ల సెక్టార్ గుంటూరు పల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు జరుపుకున్నారు.మాజీ తాజా సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానం బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు త్రాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.గర్భిణీలు తల్లులు పిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించారు మరియు పౌష్టికాహారం గురించి మొదటి ఆరు నెలల వయసు వచ్చేవరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పారిజాతం పాల్గొన్నారు.గుంటూరుపల్లి అంగన్వాడీ టీచర్ ఎస్.కె యాకూబి అక్క 34 సంవత్సరాల నుండి అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహించి రిటైర్మెంట్ అవుతున్న సందర్భంగా గ్రామ మాజీ తాజా సర్పంచ్ కర్నాటి పర్వతమ్మ, గ్రామ కార్యదర్శి మరియు సూపర్వైజర్ పారిజాతం గర్భిణీ బాలింతలు గ్రామ పెద్దలు అంగన్వాడీ టీచర్స్ శాలువాతో సన్మానించారు.



## ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

నర్సంపేట, ఆగస్టు 2,ప్రభాతవార్త



ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ అన్నారు. శుక్రవారం నర్సంపేటలోని బాలనగర్‌లో లంబాడి హక్కుల పోరాట సమితి ఏర్పాటు చేసిన సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిందని అన్నారు.దానిని తూచే తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా రాష్ట్రంలోని గిరిజన కుటుంబాలకు 12లక్షల ఆర్థిక సాయం అందించి గిరిజన నిరుద్యోగులను ఆర్థిక అభివృద్ధిని సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు మొదలుపెట్టాలని మరియు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలలో కాంటాక్ట్ పనులలో గిరిజనులకు 12శాతం అమలు అయ్యే విధంగా చూడాలని అలాగే పక్కా రాష్ట్రం కర్ణాటకలోని గిరిజనులకు తండా బోర్డ్ ఏర్పాటు చేసి తద్వారా అభివృద్ధికి వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుపేత గిరిజన నిరుద్యోగులను గుర్తించి లోన్లు ఇచ్చి అభివృద్ధి చేయాలన్నారు.

## ఓబీసీ మహాసభను విజయవంతం చేద్దాం

### -బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల ఆవరణలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 7న జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహాసభ ఛలో అమృత్ సర్(పంజాబ్) పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తులు వేరైనా బీసీల నెత్తురు ఒక్కటేనని బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదని బీసీ బిగ్గెస్ట్ క్యాస్ట్,బ్రిలియంట్ క్యాస్ట్, బెస్ట్ క్యాస్ట్ ఇన్ ఇండియా అని ప్రతి ఒక్క బీసీకి తెలిసేలా చాటి చెప్పాలని అన్నారు.దేశ జనాభాలో 60శాతం ఉన్న బీసీల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పంజాబ్‌లోని అమృత్‌ససర్‌లో జాతీయ ఓబీసీ 9వ మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున ఈ మహాసభకు వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బీసీల సత్తా చాటాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు జీజుల సాగర్, చెన్నూరి రవి ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి ఓడపెల్లి రమేష్, మర్రి క్రాంతి కుమార్, పెండ్యాల కృష్ణ, ఆవుల పృథ్వీరాజ్, కొలిపాక సుధాకర్, దాసరి సాయి, కాలకొండ సత్యం చారి, ఉడుత రవి, కందికొండ మల్లికాంబ, సంగెపు దుర్గ, బల్లు యాదగిరి, మేతి భాస్కర్, కందికొండ సదయ్య, శీరంశెట్టి రాజేందర్, నరేష్, నాగరాజు, సర్వేశం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యూత్ స్పోర్ట్స్ మీట్‌కి ఎంపికైన గిరిజన విద్యార్థి

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



గోవాలో జరిగిన 18వ జాతీయ స్థాయి యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ గేమ్ ఛాంపియన్షిప్ పోటీలలో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఇప్పలతండా వాసి ఐఐటి(ఐఐఐటి) బాసర కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న దారావత్ ఉదయ్ జాతీయస్థాయిలో లాంగ్ జంప్ పోటీలలో బంగారు పతకం సాధించాడు.ఉదయ్ లాంగ్ జంప్ పోటీలలో ప్రతిభ కనబరిచినందుకు అంతర్జాతీయ పోటీలలో మన దేశం తరపున అర్హత సాధించాడు.ఇంటర్నేషనల్ యూత్ గేమ్స్ చాంఫియన్షిప్ నేపాల్ దేశంలోని పోకార పట్టణంలో 2024 సెప్టెంబర్ 1 నుండి 6 నేషనల్ యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఇండియా తరపున పాల్గొనబోతున్నాడు.

## తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జిల్లా ఆస్పత్రిని సందర్శించిన ఏసిడిపిఓలు

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నర్సంపేట ప్రాజెక్టు ఏసిడిపిఓలు శ్రీదేవి, హేమలత అంగన్వాడీ టీచర్స్ శుక్రవారం జిల్లా ఆస్పత్రిని సందర్శించారు. హాస్పిటల్‌లోని గైనిక్ విభాగంలో శుక్రవారం పరీక్షల కోసం వచ్చిన 35 మంది గర్భిణీ స్త్రీలు మరియు డెలవరీ అయివున్న 16 మంది బాలింతలను తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ సందర్భంగా గైనకాలజిస్టులు శశి జోత్స్న, వనిత, లక్ష్మి మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ నిర్మల, హెల్త్ ఎడ్యుకేటర్ మార్త, ఏసిడిపిఓలు శ్రీదేవి, హేమలత, సూపర్వైజర్ రాధ, అంగన్వాడీ టిచర్స్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వడం ఎంత ముఖ్యమో బిడ్డ పుట్టిన తర్వాత మొదటిగా వచ్చే ముర్రుపాలు పట్టడం కూడా చాలా ముఖ్యమని,ముర్రుపాలలో వ్యాధి నిరోధన శక్తి ఎక్కువగా ఉంటుందని,ఇవి త్రాగించడం వల్ల పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని,తల్లి బిడ్డల బంధం కూడా బలంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నల్లా భారతి, గౌసియా, వాణి, ఆశా కార్యకర్తలు రమ, జమున, సునీత, గర్భిణీ బాలింత స్త్రీలు పాల్గొన్నారు.

## నాగారంలో వైద్య శిబిరం

చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



మండలం లోని నాగారం గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అర్చన తెలిపారు.116 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.అలాగే పలువురికి రక్తపుతా నమోనాలు డయాబెటిస్ బీపీ పరీక్షలు చేయడం జరిగింది అన్నారు.అనంతరం వైద్యాధికారిని మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.సిబ్బంది నిత్యం గ్రామంలో ఫీవర్ సర్వే చేస్తున్నారన్నారు.ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు. సూపర్వైజర్ రమాదేవి, సిబ్బంది ప్రవళిక, పద్మ, ఆశ కార్యకర్తలు కళ్యాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది చివరి నాటికి భూసేకరణ సమస్యకు పరిష్కారం

**ఇప్పటికే కొండంపల్లి నిర్వాసితులతో సంప్రదింపులు**

**గడ్డిగానిపల్లి నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ**

**భూనిర్వాసితులకు త్వరలో నష్టపరిహారం చెల్లింపు**

**రానున్న రోజులలో ఏరియాలో ఆశించిన మేర ఉత్పత్తి**

*భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త*

సింగరేణిలోని అన్ని డివిజన్‌లలో కన్నా ఉత్పత్తి, ఉత్పాదకతల విషయంలో వెనకంజలో ఉన్న భూపాలపల్లి ఏరియాను గాడిలో పెట్టె పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రధానంగా నెలకొన్న సమస్యలను అధిగమించటం కోసం సింగరేణి సీఎండీ ఎన్ బలరాం, సింగరేణి డైరెక్టర్‌లు ఎన్‌వికే శ్రీనివాస్‌లు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ప్రధానంగా ఎదురవుతున్న సమస్యలను అదిగమించటం కోసం ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు. దీంతో భూపాలపల్లి ఏరియాలో నెలకొన్న ప్రధానమైన భూసేకరణ, నిర్వాసితులకు నష్టపరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్రాజెక్టు, అనుమతులు, ఉపరితల గనులకు తలనొప్పిగా మారాయి. ఇదిలా ఉండగా అండర్‌గ్రౌండ్ గనులలో కాలం చెల్లిన ఎస్‌డిఎల్ యంత్రాలు ఉన్నందున సక్రమంగా పనిచేయక ఆశించిన మేరకు ఉత్పత్తి జరగటం లేదు. దీంతో పాటు ప్రాసెస్డ్ ఓబి ప్రాజెక్టు నుండి ఇసుక ఉత్పత్తి జరగనందున వేగంగా పనులు సాగటం



లేదు.

**కొండంపల్లి నిర్వాసితులతో సంప్రదింపులు :** భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03 తవ్వకంకు అవసరమైన 1050 ఎకరాలలో 444 ఎకరాలకు పూర్తి స్ధాయిలో సర్వే పనులు పూర్తయ్యాయి. ఇందుకు సంబందించిన అభ్యంతరాలను గుర్తించటం కోసం రెవిన్యూ శాఖ పేపర్ ప్రకటన కూడా ఇవ్వనుండి. మిగిలిన భూమి కోసం సర్వే పనులను సైతం వేగవంతం చేసింది. అంతే కాకుండి 134 ఎకరాలకు సంబందించిన భూమి విషయంలో ధరను నిర్ణయించటం కోసం సింగరేణి యాజమాన్యం చోరవ చూపి రైతులతో పలుమార్లు సమావేశం నిర్ణయించారు. త్వరలో అట్టి భూములకు ధర నిర్ణయం కానుంది. ఇదిలా ఉండగా కోండంపల్లి గ్రామం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకెజి కింద వారికి ప్రభుత్వ మెడికల్ కాలేజి ముందు గల భూమిని సింగరేణి సంస్ధ ఇప్పటికే కేటాయించింది. కోండంపల్లి గ్రామంలో 374 నిర్మాణాలను ఇప్పటికే గుర్తించగా 150 మంది నిర్వాసితులకు నష్టపరిహారంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇచ్చేందుకు సింగరేణి సంస్ధ సిద్దంగా ఉంది. ఇందులో భాగంగా మెడికల్ కాలేజి ముందు కేటాయించిన స్ధలంఓ నిభందనల ప్రకారం కమ్యూనిటి హాల్‌తో పాటు త్రాగునీరు, మౌళిక సదూపాయాలను కల్పించటం కోసం త్వరలో టెండర్‌లను పిలవనున్నారు.

గడ్డిగానిపల్లి నిర్వాసితులకు సైతం నష్టపరిహారం

కేటికే ఓసీపీ 02 పరిధిలోని ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు సైతం నష్టపరిహారం చెల్లించటం కోసం అధికారులు వేగవంతం చేస్తున్నారు. 101 ఎకరాలకు సంబందించిన నష్టపరిహారం సైతం త్వరలో విడుదల చేయనున్నట్లు సమాచారం. అంతేకాకుండా సుమారు 900 మంది కలిగిన గడ్డిగానిపల్లి గ్రామంకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజిలో భాగంగా తరలించుటకు చర్యలు చేపట్టారు. గత కొంత కాలంగా నష్టపరిహారంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి కోసం ఎదురుచూస్తున్న గడ్డిగానిపల్లి నిర్వాసితుల అడ్డుగోడలు పోనున్నాయి.

**ఈనెలలో సింగరేణి సీఎండీ పర్యటన**

భూపాలపల్లి ఏరియాలో సింగరేణి సంస్ధ సీఎండీ ఎన్ బలరాం ఈనెలలో పర్యటించనున్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03 ప్రాజెక్టులో అత్యాధునిక క్రషర్, ఉప్పల్‌లో ఆటోమెటిక్ ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్‌ను సీఎండీ ప్రారంభించటం కోసం అధికారులు సిద్దం చేస్తున్నారు. అనంతరం జరిగే వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సీఎండీ బలరాం పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు రంగం సిద్దం చేస్తున్నారు.

**నిభందనల ప్రకారం త్వరలో నష్టపరిహారం......సయ్యద్ హబీభ్‌హుస్సేన్**

ఏరియాలోని కేటికే ఓసీపీ 02, 03 ప్రాజెక్టు ఏర్పాటుతో భూములు కోల్పోయిన రైతులందరికి ప్రభుత్వ నిభందనల ప్రకారం నష్టపరిహారం చెల్లించుటకు సిండరేణి సంస్ధ సిద్దంగా ఉంది. అంతే కాకుండా ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి కింద కొండంపల్లి, గడ్డిగానిపల్లి నిర్వాసితులకు నష్టపరిహారంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తాం.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త*



ప్రజలు తపాలశాఖ ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి సబ్ డివిజన్ అధికారి రామక్రిష్ణ అన్నారు. భూపాలపల్లి మండలంలోని పంబాపూర్ బ్రాంచీ పోస్టాఫీస్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తపాల శాఖలో అధిక వడ్డీతో పొదుపు పథకాలు, సుకన్య సమృద్ధి యోజన, ఫిక్స్‌డ్ డిపాజిట్, ఇన్సూరెన్స్ వంటి అనేక సదూపాయాలను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉండి అందించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ సేవల ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఉండే పేద మద్య తరగతి వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఒ నరేష్‌చారి, బీపీఎంలు వెంకటేష్, లక్ష్మినారాయణ, రాజేష్, యుగేందర్, శివరాం, ప్రశాంత్, వినయ్ తదితరులు పాల్గోన్నారు.

## వర్గీకరణతో తీరిన చిరకాలవాంఛ

*భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త*



ఎంఆర్‌పిఎస్ చేపట్టిన ఉద్యమ ప్రస్ధానం కారణంగా 30 ఏళ్ల సుధీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌ఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి అన్నారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలపటంతో మాదిగ కులస్తులు ఎంతో సంబరాలు జరుపుకుంటున్నారని వెల్లడించారు. గ్రామ స్ధాయి నుండి మొదలుకొని పట్టణ ప్రాంతాల వరకు సంబరాలు చేసుకుంటున్నారని పేర్కోన్నారు. 1994 జూలై 7న ఈదుమూడి గ్రామం ప్రకాశం జిల్లాలో మొదలైన ఎంఆర్‌పిఎస్ ప్రస్ధానం వ్యవస్ధాపక అద్యక్షులు మంద క్రిష్ణమాదిగ ఆద్వర్యంలో 30 ఏళ్లపాటు అనేక రకమైన పోరాట, ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. పలు రాజకీయ పార్టీలు, పాలక ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాలు జరిగాయన్నారు. ఎట్టకేలకే గుర్తించిన కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం సానుకూలంగా స్పదించగా చివరికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిందని అన్నారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## లాభాల వాటా 35 శాతం అందజేయాలి

*భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త*



గత సంవత్సరం సింగరేణి లాభాల వాటాను ప్రకటించి అందులో సింగరేణి కార్మికులకు 35 శాతం వాటా ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో శుక్రవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి అద్యక్షత వహించగా రమేష్ మాట్లాడారు. సింగరేణి బ్లాకులను వేలం పాట నుండి విరమించుకో వాలని, సింగరేణిలో రాజకీయ జోక్యంను తగ్గాలని, సింగరేణి సొమ్మును కాంగ్రేస్ ప్రభుత్వం సోంత ప్రయోజనాల కోసం పంచడం మానుకోవాలని సూచించారు. ఇంటర్నల్ కార్మికులకు మాత్రమే సింగరేణిలో ప్రమోషన్‌లు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచీ సహాయ కార్యదర్శులు ఎండి ఆసీఫ్‌పాష, జి సుధాకర్‌రెడ్డి, వైస్ ప్రసిడెంట్ మాతంగి రాంచందర్, నూకల చంద్రమౌళి, పి నారాయణవ ూర్తి, యు కుమారస్వామి, ఎన్ సత్తి, వి రాజేందర్, జోన్న రాజు, తిరుపతిరెడ్డి, కూరపాటి శ్రీనివాస్, సాయితేజ, బెల్లం శ్రీనివాస్, రఘునాధ్, సిహెచ్ రాంచందర్, జి శ్రీనివాస్, బండారి రాజయ్య, చందు పాల్గోన్నారు.

## విద్యుత్ శాఖ-పొలం బాట

**-పాల్గొన్న కాటారం ఏడిఈ నాగరాజు, ఏఈ సంపత్ యాదవ్**

*మల్హార్‌రావు, ఆగస్టు 02, ప్రభాతవార్త*

మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తలెత్తిన విద్యుత్ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ పొలం బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాటారం ఏడిఈ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అవసరాలకు ఎలాంటి విద్యుత్ అందించడం కోసం కొయ్యూరు సెక్షన్‌లోని దబ్బగట్టు గ్రామంలో పాడైపోయిన ఎల్‌టిపిన్ ఇన్సులేటర్‌ల సరిచేసే పనులు కొయ్యూరు ఏఈ సంపత్ యాదవ్ మరియు సిబ్బందితో కలిసి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లైన్‌మెన్ అశోక్, జూనియర్ లైన్‌మెన్ నరేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ కాలనీవాసులకు ఇంటినెంబర్‌లు కేటాయించాలి

**సీపీఐ ఆద్వర్యంలో మున్సిపల్ ముట్టడి**

*భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త*



గత రెండు సంవత్సరాలుగా భగత్‌సింగ్ కాలనీలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న గుడిసెవాసులకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇచ్చి ఇంటి నెంబర్ కేటాయించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కమిటీ పిలుపు మేరకు భగత్‌సింగ్ కాలనీ వాసులకు ఇంటి నెంబర్‌లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. సీపీఐ పార్టీ కార్యాలయం నుండి సుమారు 1000 మంది గుడిసె వాసులు ఎర్రజండాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గుడిసెలు వేసుకున్న వారందరికి పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వటం జరిగిందని, మౌళిక వసతులు కల్పించాలని, పట్టాలు ఇచ్చి, ఇంటినెంబర్‌లను అలాట్ చేయాలని కోరారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని ప్రకటించి పేదలకు ఇవ్వలేదని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ఇచ్చిన మాట ప్రకారం పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ విషయంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్, ఎంఎల్‌ఎ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో పాల్గోన్న నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్వంత పూచికత్తుపై విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొరిమి సుగుణ, క్యాతరాజు సతీష్, నేరేళ్ల జోసఫ్, వేముల శ్రీకాంత్, పీక రవికాంత్, మరాఠీ కాంతారావు, ఆరబోయిన వెంకటేష్, యాకూబ్, పోనగంటి లావణ్య, గోలి లావణ్య, వనిత, సంద్య, శ్రీలత, రాజేశ్వరి, స్వరూప తదితరులు పాల్గోన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

*భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త*



భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దకుంటపల్లి తండాలో శుక్రవారం పోలీస్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి గుడంబా స్ధావరాల్లో గల 300 లీటర్ల బెల్లం పానకంను ద్వంసం చేశారు. అనంతరం గ్రామంలో నాటు సారా, నల్లబెల్లం, గుడుంబా నిర్మూలన కోసం అవగాహన కల్పించారు. భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్, ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# సిఎంసి స్థలం ముమ్మాటికి గ్రామానిదే

**-అఖిలపక్ష రాజకీయ కమిటీల ఏకాభిప్రాయం**



*బయ్యారం,ఆగస్టు2,ప్రభాతవార్త*

మండలంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి సిఎంసి స్థలం వివాద నేపథ్యంలో పౌర పట్టా కలిగిన భూమిని గ్రామానికి 1800గజాలు ఇవ్వడం జరిగిందని ఇది మండల ప్రజలందరికి తెలిసిన విషయమేనని అఖిలపక్ష నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని గాంధీ సెంటర్‌లో మండల రాజకీయ పార్టీల అఖిలపక్ష నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి నాయకులు గౌని ఐలయ్య, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు కంబాల ముసలయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్, సిపియం జిల్లా నాయకులు రాజన్న, సిపిఐ సారికశ్రీ, టిడిపి, బిజెపి పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ మండలకేంద్రంలోని సిఎంసి స్థలం గ్రామ అభివృద్ధి కోసం ఆనాడు 2005లో గ్రామానికి ఇచ్చిన మాట వాస్తవమేనని నేడు కొంతమంది తమ స్వలాభం కోసం అట్టి విలువైన స్థలంపై కన్నేసి దానిని కాజేయానలి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నట్లు అఖిలపక్షం ఆరోపించారు. గ్రామ అభివృద్ధి కోసం ఇచ్చిన స్థలంపై వివాదాలు సృష్టిస్తూ కుల రాజకీయాలు చేస్తూ గ్రామాన్ని, గ్రామ ప్రజల ఐక్యతను ఇబ్బంది పెట్టే చర్య అనైతికమని ఆరోపించారు. గతంలో గ్రామాభివృద్ధి కోసం గ్రామ పెద్దలు ప్రభుత్వ ఆసుపత్రికి, కళాశాలకు, పోలీస్‌స్టేషన్ ఇచ్చిన స్థలాలు ఇచ్చి అభివృద్ధికి పాడుపడినట్లు తెలిపారు. సిఎంసి స్థలంపై ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే, ఎంపి, మంత్రులను కలసి మెమోరండం ఇచ్చి న్యాయం జరుగకపోతే దశలవారిగా ఉద్యమం చేపడుతామని నాయకులు ఏకాభిప్రాయ తీర్మాణం చేసినట్లు తెలిపారు. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచించి గ్రామాభి వృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ నాయకులు వీరవెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, సోమిరెడ్డి, సంపత్, ఐలయ్య, బాబురావు, ఐలయ్య, చంద్రయ్య, కేతమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## సింగరేణి సిఎండిని కలసిన కాంగ్రెస్ నాయకురాలు పద్మాబాయి

*మహబూబాబాద్,ఆగస్టు2,ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సింగరేణి సిఎండి బలరాంనాయక్‌ను శుక్రవారం హైద్రాబాద్‌లో లక్డికపుల్‌లోని రెడ్డిహిల్స్ లోని వారి కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు లకావత్ పద్మాబాయి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మరిపెడ సిడిపిఓగా ఎల్లమ్మ

*మరిపెడ,ఆగస్టు2,ప్రభాతవార్త*



మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివోగా ఎల్లమ్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సిడిపివో శిరీష మహబూబాబాద్‌కు బదిలీ కాగా డోర్నకల్ మున్సిపాలిటిలో సిడిపివోగా పనిచేసిన ఎల్లమ్మ ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిడిపివో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని, అంగన్వాడి టీచర్‌లు సమయపాలన పాటిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రాజ్య లక్ష్మి, ఉషారాణి, శ్రీదేవి, రాణి, శ్రీలత, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## సదరం క్యాంపునకు ధరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్,ఆగస్టు2,ప్రభాతవార్త*

ఈ నెల సదరం క్యాంపుకు అర్హుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు నెలలో జరిగే సదరం క్యాంపుకు నేడు ఉదయం 11.30గంటలకు అన్ని మీసేవా కేంద్రాల్లో స్లాట్లు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. అర్హులైన వారు స్లాట్ బుక్‌చేసుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపుకు హాజరు కావాలని సూచించారు.

## కిష్టాపురంలో వైద్యశిబిరం

*బయ్యారం,ఆగస్టు2,ప్రభాతవార్త*

మండలంలోని కిష్టాపురంలో డాక్టర్ అంబాల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. జ్వరం బారిన పడిన రోగుల రక్తనమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆనారోగ్యం బారిన పడిన వారు ఆరోగ్యకేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకొని మందులు వాడాలన్నారు. తమ ఇంటి చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి పవన్, పిహెచ్ఎన్ కళావతి, ఏఎన్ఎం సునిత, రమాదేవి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల పెన్షన్‌ను తక్షణమే పెంచాలి

*కురవి,ఆగస్టు2,ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో వికలాంగులకు రూ.6వేలకు పెన్షన్ పెంచుతామని ఇచ్చిన హామిని వెంటనే అమలు చేయాలని వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సంబందిత వినతిపత్రాన్ని ఎంపిడివోకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల మెనిఫెస్టో ప్రకారం వికలాంగులకు 6వేల పెన్షన్‌ను 8నెలలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదన్నారు. పెన్షన్ రాని వారు ధరఖాస్తు చేసుకునే విధంగా వెబ్‌సైట్ రూపొందించాలన్నారు. మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న వికలాంగులకు సంవత్సరానికి 200పనిదినాలు కల్పించాలన్నారు. కందిపాటి ఉమేష్, వెంకన్న, సీతారామయ్య, ఉపేందర్, ఉప్పలమ్మ, వెంకన్న, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయం

**-మరిపెడ జెడ్పిటిసి శారధరవీందర్**

*మరిపెడ,ఆగస్టు2,ప్రభాతవార్త*



మండల ప్రజల అభివృద్ధికి ఆహర్నిశలు కృషిచేస్తూ ప్రజల మౌళిక వసతులు కల్పించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని జెడ్పిటిసి తేజావత్ శారధర వీందర్ అన్నారు. శుక్రవారం జెడ్పి నిధుల నుండి రూ.3లక్షలతో తానంచర్ల శివారులోని ప్రముఖ గంగమ్మ దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం సోలార్‌లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గంగమ్మ జాతర జరుగుతుందని ఆ సమయంలో తెలంగాణ నుండి కాకుండా పక్క రాష్ట్రాల నుండి ఇక్కడకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివ స్తారన్నారు. భక్తుల సౌకర్యార్థం సోలార్‌లైట్లు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. రవీందర్, ముకేష్, ఆలయ పూజారి లింగన్న పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు గ్రామపంచాయితీకి సహకరించాలి

*గార్ల, ఆగష్టు2 ప్రభాతవార్త:*



ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటు పరిసరాల పరిశుభ్రతకు గ్రామపంచాయితీకి సహకరంచాలని పంచాయితీ కార్యదర్శి కిషన్ కోరారు. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, జిల్లా పంచాయితీ అధికారి కనకదుర్గ ఆదేశాల మేరకు మేజర్ గ్రామపంచాయితీలోని పలువీధుల్లో శుక్రవారం సిబ్బందితో ముమ్మరంగా శానిటేషన్ పనులు చేపట్టారు. ఈసందర్భంగా డ్రైనేజీల్లో, మురుగు నీటినిల్వల్లో బ్లీచింగ్ చేయించి రోడ్లవెంట పెరిగిన పిచ్చి మొక్క లను తొలగించి శుభ్రం చేయించారు. ఏఎన్ఎంలు, ఆశాలు పి.పద్మ, పార్వతి, శాంత, విజయలక్ష్మి, జిపిసిబ్బంది పిడమర్తిదాసు, తదితరులున్నారు.

## ఎస్సి వర్గీకరణపై ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో సంబురాలు

*కురవి,ఆగస్టు2,ప్రభాతవార్త*



ఎస్సి వర్గీకరణపై సుప్రింకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో శుక్రవారం మండల ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గత 30ఏళ్లుగా మంద కృష్ణ చేస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి సరైన ఫలితం లభించిందన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం మండల ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు దైద భద్రయ్య, కిన్నెర మల్లయ్యను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుభీమాకు ధరఖాస్తు చేసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి**

*మహబూబాబాద్,ఆగస్టు2,ప్రభాతవార్త*



మండలంలోని రైతులు 28జూన్2024లోపు కొత్తగా పట్టాలు వచ్చిన పట్టాదారులు రైతుభీమాకు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14ఆగస్టు 1965 నుండి 14ఆగస్టు2006లోపు మద్యన జన్మించిన వారు రైతుభీమాకు అర్హులన్నారు. రైతులు తమతమ క్లస్టర్ పరిధిలోని ఎఈవోకి ఈ నెల 5లోపు ధరఖాస్తుతో పాటు రైతు పట్టాపాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్‌లు సమర్పించాలని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను సాదిస్తాం

**-ఎస్సీ వర్గీకరణ పట్ల హర్షం వ్యక్తం చేసిన**

**-మాదిగ, ఉపకులాల జర్నలిస్టులు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు2,ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణపై సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ ఆశయాలను సాదిస్తామని మాదిగ, ఉపకులాల జర్నలిస్ట్ సంఘం జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం జర్నలిస్టులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు అంబేద్కర్ ఆదర్శప్రా యుడన్నారు. ఆయన ఆశయాలతో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలన్నారు. గత 30ఏళ్ల కల సాకారమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గంగుల యాదగిరి, సుదీర్‌కుమార్, శ్రావణ్, కిరణ్, రాజు, శ్రీనివాస్, యాకాంబ్రం, మాదాసు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

తొర్రూరు,ఆగస్టు 02,(ప్రభాతవార్త)

రైతు సంక్షేమం కా ంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ అన్నారు.శుక్రవారం మండలంలోని మడిపల్లి శివారులోని సోమవరపు కుంట తండాలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు విద్యాసాగర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డిల చిత్రపటాలకు రైతు రుణమాఫీ పొందిన రైతులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు



రైతులకు ఇచ్చిన హామీ రెడండు లక్షల రైతు రుణమాఫీని మాఫీ చేయడంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసిపోతుందని,రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో ప్రతి రైతుచాలా సంతోషంగా ఉన్నారని,రైతు సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇచ్చార్జి మెరుగు మల్లేశం గౌడ్,నాయకులు రెడ్యానాయక్,బానోతు వీరన్న,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు సరిత,మంగమ్మ,తండా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మురుగునీటిలో పిచ్చిమొక్కలు నాటుతూ నిరసన

నెల్లికుదురు,ఆగస్టు 2, (ప్రభాతవార్త)



మండలంలోని మునిగలవీడు గ్రామంలోని అంతర్గత రోడ్ల పక్కగా గుంతలు ఏర్పడి నీరు నిల్వ ఉండటంతో ముగురునీటిలో దోమలు చేరి విషజ్వరాలు వచ్చే ప్రమాధం పొంచి ఉన్నందున అధికారుల తక్షణమే స్పందించి గ్రామంలో శానిటేషన్‌లో బాగంగా దోమలు మందు పిచుకారీ చేయాలని సిపిఎం మండల నాయకులు ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వీదుల్లో నీటి నిల్వతోపాటు గ్రామంలోని 2,3,4వార్డుల ఎస్సీ కాలనీలో గుంతలు ఎక్కువగా ఉండటంతో బురధనీరు ఎక్కువగా ఉండి డెంగ్యు, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు.గతంలో ఎన్నిసార్లు పాలకులకు తెలిపినా పట్టించుకోలేదని,ప్రస్తుతం అధికారులైనా పట్టించుకుని గ్రామంలో శానిటేషన్ కోసం బ్లీచింగ్ పౌడర్, దోమలమందును స్ప్రే చేయాలని కోరుతూ బురధలో మొక్కలను నాటుతూ నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు సంగీత, భద్రమ్మ, అన్నప్రేమ, ఎల్లమ్మ, సుగుణ, వెంకటమ్మ, చైతన్య,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాలాజిపేటలో తల్లిపాల వారోత్సవాలు

బయ్యారం,ఆగస్టు2,(ప్రభాతవార్త)



అన్ని పోషక విలువలు కలిగిన తల్లిపాలను పిల్లలు పుట్టిన వెంటనే త్రాగిం చాలని తల్లిపాలు పిల్లలకు శ్రేష్టమని అంగన్వాడి టీచర్ సరోజ అన్నారు. శుక్రవారం మం డలంలోని బాలాజిపేటలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన పిల్లలకు ఐదు నిమిషాలు త్రాగించాలని పెరుగుతున్న పిల్లలకు పది నుండి పదిహేను నిమిషాలు త్రాగించాలని తల్లిపాలు తేలికగా జీర్ణమవుతాయని తద్వారా తల్లికూడా ఆరోగ్యంగా ఉందేలా చేస్తాయన్నారు. పిల్లల్లో రోగనిరోధక శక్తి పెంపొందింప చేస్తాయన్నారు. తల్లి పిల్లలకు ఆరు నెలల పాటు పాలు ఇవ్వాలన్నారు. తల్లులు ప్రోటీన్స్, విటమిన్స్ ఉన్న ఆహారాలు తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయాలు, పండ్లు, చేపలు, గుడ్లు తినాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిత, సూరాంబ, సుజాత, స్థానిక మహిళలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లో శానిటేషన్ నిర్వహించాలి

గార్ల, ఆగస్టు2 (ప్రభాతవార్త):



ప్రస్తుత వర్షాకాలం ప్రారంభమైందున అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయితీల అధికారుల ఆధ్వర్యంలో శానిటేషన్ నిర్వహిస్తు పరిసరాల పరిశుభ్రతలను పాటించి సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సంబంధిత మండల అధికారులు, గ్రామపంచాయతీ అధికారులను కోరారు. సైడ్‌డ్రైనేజీ కాలువలను పూడికతీయాలని, రోడ్లవెంట పిచ్చిమొక్కలు, గడ్డిపొదలు పెరగకుండా శుభ్రం చేయించాలన్నారు. వాటర్‌ట్యాంకులను శుభ్రం చేయిస్తు క్లోరినేషన్ చేయాలని, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలని దోమలు పెరగకుండా గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని పంచాయితీ అధికారులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని ఆమే కోరారు. ఇంటి పరిసరాలో నీరునిలువలేకుండా, చెత్తాచెదారంను రోడ్లపై వేయకుండా పరిసరాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన దోమల వ్యాప్తి తగ్గుతుందని, దోమలు కుట్టకుండా దోమతెరలను వాడాలని, జ్వరాలు వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను సంప్రదించాలని మండల ప్రజలకు ఆమే సూచించారు.

## పోగొట్టుకున్న వ్యక్తికి సెల్‌ఫోన్ అందజేత

గార్ల, ఆగస్టు2 (ప్రభాతవార్త):



గత సంవత్సరం పోగోట్టుకున్న సెల్‌ఫోన్‌ను సంబంధిత పోర్టల్ ద్వారా వెతికి సంబంధిత వ్యక్తి సెల్‌ఫోన్ అందించడం జరిగిందని ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం మద్రిగూడెం వేటవెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలలో భాగంగా స్వామివారి తెప్పోత్సవం రోజున సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లు గార్లకు చెందిన ఐలి వాసు పోలీస్‌స్టేషన్‌లో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ చేసుకొని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సిఈఐటి పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్ కామేపల్లి మండల తాళ్ళగూడెం గ్రామానికి చెందిన వ్యక్తివద్ద ఉన్నట్లు గుర్తించి వెంటనే అతనికి ఫోన్‌చేయగా సంబంధిత వ్యక్తి శుక్రవారం స్వచ్ఛందంగా గార్లపోలీస్‌స్టేషన్‌కు వచ్చి అందించగా పోగొట్టుకున్న వ్యక్తిని పిలిపించి చేతుల మీదుగా అందించడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు. సెల్‌ఫోన్ అందించినందుకు వాసు ఎస్సై, పోలీస్‌సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## సమన్వయంతో పార్టి ప్రతిష్టతకు ఐక్యంగా కృషిచేద్దాం

గార్ల, ఆగస్టు2 (ప్రభాతవార్త):



మండలంలో ఏకపక్షంగా, ఒంటేద్దుపోకడలు కాకుండా ఒక్కరే శాసించే దోరణిలు మానుకుంటు కాంగ్రెస్‌పార్టిలో నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేస్తు ప్రజా సమస్యల పరిష్కారంలో తమవంతు కృషి చేస్తు పార్టి ప్రతిష్టతకు కృషి చేయాలనే సదుద్దేశ్యంతోనే కోరుకుంటున్నట్లు మండల కాంగ్రెస్‌పార్టి కార్యనిర్వాహక కమిటి అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణగౌడ్ తెలిపారు. మండల కాంగ్రెస్‌పార్టి సీనియర్ నాయకులు స్థానిక ఏవిఆర్‌ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు యేండ్లతరబడి పార్టిని నమ్ముకొని అందరిని కలుపుకుంటు పార్టి బలోపేతానికి కృషి చేస్తు వస్తున్నామని, కాంగ్రెస్‌పార్టి అధికారంలో ఉందని ఏకపక్షంగా ఒక్కరే అందరిని శాసిస్తు చెలామని అవుతు ఉండటం మూలాన మండల పార్టిలో యేండ్లతరబడి పార్టికోసం శ్రమిస్తున్న నాయకులు, అభిమానులు, జెండాలు మోస్తున్న కార్యకర్తలు, మిత్రపక్షాల నాయకులు అవమానాలకు, ఇబ్బందులకు గురి అవుతున్నట్లు ఈవిషయమై పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే దృషికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. ఏకపక్షవ్యవహారంతో పార్టిలో అనైక్యతకు గురిఅవుతున్న నాయకులు పుల్లూరు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేకు, పార్టి సీనియర్ నాయకులు సురపురెడ్డి వెంకటరెడ్డికి సమాచారం ఇవ్వడం జరిగిందని, సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేను అవమానపరిచినట్లు వక్రంగా చిత్రీకరిస్తు దుష్ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. పార్టి అప్రతిష్ట పాలుకాకుండా భవిష్యత్‌లో పార్టి బలోపేతానికి కృషి చేసేవిధంగా నాయకులను, కార్యకర్తలను కలుపుకుని ఐక్యంగా కృషి చేయుటకు పాటువడాలని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సూరపురెడ్డి వెంకటరెడ్డి, రావూరి వెంకట్రామయ్య, జర్పుల భీముడునాయక్, గుండా వెంకటరెడ్డి, కొనకంచి రామకృష్ణ, ఆళ్ళ సాంబశివరావు, శంషాద్‌బేగం, బాణోత్ అర్జునా, కొనతం సత్యనారాయణరెడ్డి, గోదా మోహన్‌రెడ్డి, బాణోత్ రాంజీ, పృధ్వి రాజ్‌నాయక్, తదితరులున్నారు.

## గంగారంలో విద్యుత్‌శాఖ పొలం బాట

కాటారం, ఆగస్టు 2, (ప్రభాతవార్త)



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంట్లకుంట, గంగారం గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం పొలంబాట కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యుత్ అధికారులు రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వీలైనంత లూస్‌లైన్, లీన్డ్ పోల్స్ సరిచేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాటారం విద్యుత్ శాఖ ఏడిఈ నాగరాజు, విద్యుత్ శాఖ కాటారం ఏఈ మేఘనాథ్, లైన్ ఇన్స్‌పెక్టర్ కిరణ్, లైన్‌మెన్ ప్రవీన్, అన్‌మ్యాన్డ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందచేత

నర్సింహులపేట,ఆగస్టు 2, (ప్రభాతవార్త)



మండలంలోని కౌసల్య దేవిపల్లి గ్రామానికి చెందిన చట్ల నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు సహాకారంతో సిఎం సహాయనిధి కోసం ధరఖాస్తు చేసుకోగా మంజూరైన నిధుల చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందచేసినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు బోరోజు లింగన్న తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీలకు అతీతంగా సిఎం సహాయనిధి చెక్కులను మంజూరి కావడం పేదలకు వరంలాంటిదన్నారు. నరసింహారెడ్డి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తొర్రూరు,ఆగస్టు 02,(ప్రభాతవార్త)

తొర్రూరు బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వెలికట్ట గ్రామంలో శుక్రవారం లక్ష్మీనరసింహ హాస్పిటల్ హన్మకొండ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలవికాస సెంటర్ మేనేజర్ వై.రమ మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మహిళల ఆరోగ్య సమస్యలకు గైనకాలజిస్ట్ రావడం అభినందనీ యమన్నారు .గ్రామస్తులు ఇలాంటి వైద్య శిబారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ కార్యదర్శి ప్రభు, కారోబార్ రమేష్, చందర్,బాలవికాస కోఆర్డినేటర్ మద్దెల రమ, ఎం.సరిత, గైనకాల జిస్ట్ డాక్టర్ కుతుజా,ప్రసన్న,సంతోష్,పాషా,రాకేష్ పాల్గొన్నారు.



# నెక్కొండలో గంజాయి పట్టివేత

*నెక్కొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త*

నెక్కొండ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నిందితులను ఎస్సై జి.అరుణ్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు.ఇట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్న పుష్కర్ హరిదాస్‌ను పట్టుకొని అతని వద్ద నుండి రూ.1,37,675 విలువ గల 5.500కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.ఈ తనిఖీలో నెక్కొండ సీఐ ఎన్.చంద్రమోహన్, సిబ్బంది బి.రమేష్, సోమ్లా నాయక్, శ్యామ్ సుందర్, ఖాజా పాషా పాల్గొన్నారు.



# ఆటో డీ వ్యక్తికి గాయాలు

*దుగ్గొండి, ఆగస్టు 2 ప్రభాతవార్త*



ఆటో ద్విచక్ర వాహనంను డీకొట్టడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గిర్నిబావిలో సోమవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మగ్రిపల్లికి చెందిన కొత్తపల్లి రమేష్ వరంగల్ నుండి ద్విచక్ర వాహనంపై మగ్రిపల్లికి వెళుతున్న క్రమంలో గిర్నిబావి సమీపంలో ఆటో అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని డీకొట్టడంతో రమేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి, చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించారు.

# తపాలశాఖ స్కీములను సద్వినియోగం చేసుకోవాలి

*కేసముద్రంరూరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త*




తపాలశాఖ ద్వారా అందించే వివిధ రకాల స్కీములను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట సబ్‌డివిజనల్ ఇన్‌స్పెక్టర్ వి.సుచెందర్ కోరారు. శుక్రవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో పోస్ట్ మాస్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు, చిన్నపిల్లలకు, రైతులకు, అన్నివర్గాల పౌరులకు తపాలశాఖ ద్వారా అందించబడే వివిధ పథకాలైన తపాల జీవితభీమా, సుకన్య సమృద్ధియోజన, ఐపిపిబి ఖాతాలు, చిన్నమొత్తాల పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. తక్కువ మొత్తంలో 520చెల్లించి రూ.10లక్షల భీమా పొందవచ్చని, 749తో 15లక్షల వరకు భీమా పొందవచ్చన్నారు. 18నుండి 65సంవత్సరాల వరకు ఉన్న ప్రతి ఒక్కరు జీవితభీమా తీసుకునేందుకు అర్హులన్నారు. పాలసీలు తీసుకొని తమ కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో దస్రునాయక్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఏకాంబరం, రవీందర్, పోస్టుమాస్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, గోపి, మల్లయ్య, వెంకటరమణ, మాధవి, శ్రీనివాసచార్యులు, రజిత, సుధాకర్, సుమన్, బాలు, పవన్, రవికుమార్, జనార్ధన్, అరవింద్, ప్రజలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన అటవీ ఉద్యోగులకు వీడ్కోలు

*గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త*

గూడూరు అటవీ రెంజ్‌లోని వివిధ స్థాయిల్లో విధులు నిర్వహించిన పలువురు అధికారులు, ఉద్యోగులు ఇటీవల ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లగా వారికి తోటి ఉద్యోగులు, అధికారులు వీడ్కోలు పలికారు. ఈమేరకు అటవీశాఖ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. రేంజ్‌కు చెందిన 14 మంది సిబ్బంది సాధారణ బదిలీల్లో భాగంగా వేరే ప్రాంతాలకు బదిలీపై వెళ్లగా వారికి ఈ కార్యక్రమంలో శాలువాలు, పూలదండలతో సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మోటారుసైకిల్ దొంగ అరెస్టు

*జనగామ టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలో మోటారుసైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు సీఐ తెలిపిన వివరాలు.. జనగామ పట్టణంలోని బాలాజీనగర్‌లో మణిదీప్ తన ఇంటి ముందు పల్సర్ వాహనం పార్కింగ్ చేసినట్లు తెలిపారు. ఇదే అదనుగా భావించిన జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు గ్రామానికిచెందిన ఉప్పు రమణారెడ్డి (27) పల్సర్ వాహనం దొంగతనం చేసేందుకు ప్రయత్నించగా గమనించిన బైక్ యజమాని అరవడంతో నిందితుడు రమణారెడ్డి అక్కడినుంచి పారిపోయాడన్నారు. ఈసంఘటనపై మణిదీప్ ఎస్ఐ భరత్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈక్రమంలో శుక్రవారం రైల్వేస్టేషన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి పారిపోతుండగా ఎస్ఐ భరత్ నిందితుడిని పట్టుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. కాగా, సదరు నిందితుడు రమణారెడ్డి గతంలో జనగామ వెలగటూరు, గంగాధర, మల్యాల, వేములవాడ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మోటారు దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లివచ్చినట్లు సీఐ తెలియచేశారు.

# జనగామ జిల్లాలో విషాదం

## - స్కూలు బస్సుకిందపడి విద్యార్థి దుర్మరణం

*జనగామ టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త :*




డ్రైవర్ అజాగ్రత్త వల్ల ప్రమాదవశాత్తు స్కూల్ బస్సుకింద పడి విద్యార్థి దుర్మరణం చెందిన సంఘటన జనగామ మండలం అడవికేశ్వాపూర్‌లో నెలకొంది. సంఘటనకు సంబంధించిన సీఐ రఘుపతిరెడ్డి తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి.. జనగామ మండలం అడవికేశ్వాపూర్ గ్రామానికిచెందిన బానోతు వరుణ్ (6) రోజువారిలా జనగామ జిల్లాకేంద్రంలోని సిద్దిపేట రోడ్డులోగల గౌతమ్ మోడల్‌స్కూల్‌లో 1వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం సాయంత్రం స్కూల్ సమయం ముగిసిన అనంతరం టీఎస్ 03యుఎ 1336నంబరుగల స్కూల్‌బస్సులో అడవికేశ్వాపూర్ గ్రామానికి వెళ్లి బస్సుదిగుతుండగా బ్యాగ్ బస్సుకు తట్టుకొని వెనుకటైరు కింద పడగా గమనించని బస్సుడ్రైవర్ అజాగ్రత్తగా బస్సును నడపడంతో విద్యార్థి వరుణ్ తలపై నుంచి టైరువెళ్లి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

# విద్యుద్ఘాతంతో వివాహిత మృతి

*గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త*



విద్యుద్ఘాతానికి గురై ఓ వివాహిత అక్కడికక్కడే తనువు చాలించిన విశాద సంఘటన మండలంలోని రాములుతండా గ్రామంలో శుక్రవారం జరిగింది. తం డావాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రాము లుతం డాకు చెందిన నూనావత్ వినోద (40) తమ ఇంట్లోనే ప్రమాద వశాత్తు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందింది. ఉపాధి కొరకు వారి ఇంట్లో ఏర్పాటు చేసుకున్న పిండి మిల్లుకు సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం మిల్లు మోటారు స్విచ్ వేసే క్రమంలో వినోద విద్యుద్ఘాతానికి గురైంది. కాపాడేందుకు ఆ సమయంలో అందుబాటులో ఎవరు లేకపోవడంతో వినోద అక్కడికక్కడే మృతి చెందింది. కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలున్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

*బయ్యారం,ఆగస్టు2,ప్రభాతవార్త*



మండలంలోని కొత్తపేట గ్రామంలో కొమురంభీం కాలనీలో దారం వీరస్వామికి చెందిన పూరిల్లు శుక్రవారం షార్ట్‌సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాధంలో వారికి సంబందించిన నిత్యవసర వస్తువులు, టూవీలర్ పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. ఈ వర్షాకాల పరిస్థితుల్లో ఎక్కడ ఉండాలో అర్ధంకావడం లేదని ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

*చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలపాలైన సంఘటన మండలంలోని కోనాపురం గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి.ఉప్పరపల్లి గ్రామానికి చెందిన రెడ్డబోయిన విజయ్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై నర్సంపేటకు వస్తున్నాడు.ఈ క్రమంలోనే కోనాపురం గ్రామ శివారులో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడిపోవడంతో అతని తలకు చేతులకు తీవ్ర గాయాలైయ్యాయి.వెంటనే స్థానికులు గమనించి 108 వాహనంలో చికిత్స కోసం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# స్వచ్ఛదానం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,ఆగస్టు2,(ప్రభాతవార్త)*



స్వచ్ఛదానం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రత్యేక కార్యాచరణతో విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 5 నుండి 9వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయడానికి ఆయా శాఖల జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, సిబ్బందితో కార్యాచరణతో పనులు చేపట్టాలన్నారు. ఈ ఐదు రోజుల్లో ఎక్కడెక్కడ ఏఏ పనులు చేపడుతారో యాక్షన్ ప్లాన్, రోజువారీగా డాక్యు మెంటేషన్ నివేదికలను పంపాలన్నారు. విద్య, వైద్య, సంక్షేమ, పంచా యతీ, ఆర్అండ్‌బి, వివిధ శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు, పాఠ శాలల కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాలతో కార్యా చరణ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అదేవిధంగా అర్బన్ ఏరియా లలో మున్సిపల్ కమిషనర్లు శానిటేషన్‌పై బిల్ కలెక్టర్లు, సూపర్ వైజర్లు, ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులను కలుపుకొని కార్యక్ర మంపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలన్నారు. మొదటి రోజు అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. అనంతరం పలు మండ లాల తహశీల్దారు, ఎంపిడివోలతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లా డారు. ఆగస్టు 5న జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల్లో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ఆగస్టు 6న త్రాగునీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు 7న మురికి కాల్వలను నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలు పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి పనులపై నిర్దిష్ట కార్యాచరణ చేపట్టి అన్ని క్షేత్రస్థాయిలో జరిగేలా స్నాహాక చర్యలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పిసీఈవో నర్మద, సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఎక్సైజ్ అధికారి కిరణ్‌కుమార్, బిసి డెవలప్‌మెంట్ అధికారి నర్సింహ స్వామి, సిపిఓ సుబ్బారావు, ఏడి సర్వేయర్ నర్సింహమూర్తి, సురేష్, హరిప్రసాద్, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యానవన అధికారి మరియన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిష నర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

**-రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ సెక్రటరి చోంగ్తు**

*మహబూబాబాద్,ఆగస్టు2,(ప్రభాతవార్త)*



వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సెక్రటరీ క్రిస్టినా జెడ్.చోంగ్తు అన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారు మాట్లా డుతూ ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు కలసి సీజనల్ వ్యాధు లను అరికట్టాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టి ప్రజలు డెంగ్యూ, మలేరియా, చికున్‌గునియా లాంటి వ్యాధుల బారిన పడ కుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వఉండకుండా చూసుకునేలా అవగాహన కల్పించా లన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పంచాయతీరాజ్, అంగన్వాడి, ఆశ, స్వయం సహాయక సంఘాలతో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని, పట్టణాల్లో మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని వార్డు లలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. పాఠశాల, కళాశాల, వసతి గృహాల్లో పరిశుభ్రతపై విద్యార్థులకు డిబేట్ల ద్వారా అవగాహన కల్పించా లన్నారు. ప్రోగ్రాం అధికారులు ప్రత్యేక క్యాంపుల ద్వారా యాంటి లార్వ కార్యక్రమాలను చేయించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ యాక్షన్ ప్లాన్ నివేదికలు అందజేయాలన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని లైన్ డిపార్ట్‌మెంట్ వారితో ఖచ్చితంగా నిర్వహించాలన్నారు. సబ్ సెంటర్లలో డెంగ్యూ పరీక్షల ర్యాపిడ్ కిట్‌లను అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డిపిఆర్‌వోల ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారి సహకారంతో విస్తృతంగా ప్రచారం, కళాజాత బృందాలతో అవగాహన కల్పించాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుండి జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్‌వత్సల్, డేవిడ్, మున్సిపల్ కమిషనర్లు రవీందర్, నరేష్‌రెడ్డి, వెంకటస్వామి, మలేరియా ప్రోగ్రాం అధికారి సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించాలి

**- జాతీయ ఎస్టీ కమిషన్‌సభ్యులు**

**జాటోత్ హుస్సేన్‌నాయక్**

*జనగామ కలెక్టరేట్, ఆగస్టు 2 (ప్రభాతవార్త) :*



షెడ్యూల్డ్ తెగల ప్రజలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించాలని జాతీయ ఎస్టీ కమిషన్‌సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్ లతో కలిసి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ ఆయా శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ తెగల ప్రజలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించాలని, వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన భవన నిర్మాణ విస్తరణకు భూసేకరణ నివేదికను పదిహేనురోజుల్లోగా ఇవ్వాలన్నారు. పీఓఏ యాక్టు కింద ఎస్టీ అట్రాసిటి కేసులను నమోదు చేయాలని, తండాల్లో వీధి దీపాలు,రోడ్లు, వాటి మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. 56ఎస్టీ కార్పొరేషన్ కింద రుణాలు మంజూరు చేయాలని, నూతన గ్రామపంచాయతీల్లో నూతన రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నిరకాల సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో భూసమస్యలు ఎదుర్కొంటున్న గిరిజనుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. తండాల్లో వెలసిన మద్యం,బెల్టుషాపులపై ఎక్సైజ్ శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. విద్యాశాఖలో ఉన్న పలు సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ జిల్లాలో రెండు డివిజన్‌లు జనగామ, స్టేషన్‌ఘనపూర్, ఒక మున్సిపాలిటీ, 281గ్రామపంచాయతీ లు ఉన్నాయని, 2011సెన్సెస్ ప్రకారం 62వేల మంది ఎస్టీ జనాభా కలిగి ఉందని, మొత్తం 12మండలాల వారీగా పదిశాతం మంది షెడ్యూల్డ్ తెగలు ఉన్నాయని హుస్సేన్‌నాయక్‌కు కలెక్టర్ వివరించారు. వివిధ శాఖల వారీగా క్షుణ్ణంగా షెడ్యూల్డ్ తెగల వివరాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరంజిల్లాలోని పలుమండలాల దరఖాస్తుదారులు హుస్సేన్‌నాయక్‌కు సమస్యలతో కూడిన దరఖాస్తులను అందచేశారు. సమీక్షలో ఆర్డీవో వెంకన్న, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గుడుంబా నిర్మూలనకు
# పకడ్బందీ చర్యలు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జిల్లాలో గుడుంబా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో గుడుంబా స్థావరాలపై ఎస్పి ఆదేశాలతో ఏక కాలంలో పోలీసు, ఎక్సైజ్ అధికారులు సిబ్బందితో కలిసి సంయుక్త దాడులు నిర్వ హించారు. ఈ దాడుల్లో భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలో 1620 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 30 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, ఏడుగురిపై కేసు నమోదు చేయగా, కాటారం సబ్ డివిజన్ పరిధిలో 1200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసంతో పాటు, 33 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, సంబధిత వ్యక్తులపై 10 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రభుత్వ నిషేధిత పదార్థాలు క్రయవిక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పదని ఎస్పీ గారు హెచ్చరించారు. పల్లెలను పట్టిపీడిస్తున్న గుడుంబాన అరికట్టడానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. అలాగే గుడుంబా సంబంధిత సమాచారాన్ని తమ పరిధిలోని స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు.

## విద్యుత్తును అవసరం
# ఉన్నంత వరకు వాడుకోవాలి

**-కలెక్టర్ ప్రావీణ్య**

*హన్మకొండ జిల్లా బ్యూరో-(ప్రభాతవార్త):*



విద్యుత్తును అవసరం ఉన్నంత వరకు వాడుకొని,అనవసరంగా వాడ కుండా ఉండటమే విద్యుత్తును ఉత్పత్తి చేసినంత విలువని హనుమకొండ జిల్లా కలెక్టరన ప్రావీణ్య అన్నారు.శుక్రవారం ప్రభుత్వ మర్కాజీ ఉన్నత పాఠశాలలో హిటాచి ఎనర్జీ కంపెనీ వారు సామాజిక బాధ్యతలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ పవర్ సిస్టమును ప్రారంభించి కలెక్టర్ మాట్లాడుతూ బొగ్గు మరియు ఇతర మార్గాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు కానీ కొన్ని రోజులకు అవి తరిగిపో తాయని, సూర్యరశ్మి, గాలి ఇవి ఎప్పటికీ తగ్గిపోవని వీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని నిరంత రాయంగా కొనసాగించవచ్చని అన్నారు.ఇటాచీ ఎనర్జీ కంపెనీవారు ఇక్కడ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.కంపెనీవారిని కలెక్టర్ ఇంకో 5యూనిట్లను మోడల్ స్కూల్స్,గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.హిటాచీ ఎనర్జీ కంపెనీ ఎండి మరియు సీఈవో వేణు మాట్లాడుతూ కంపెనీ75 సంవత్సరాలు పూర్తి చేస్తుందని,కంపెనీ సామాజిక బాధ్యతగా మర్కాజీ పాఠశాల హనుమకొండలో సోలార్ ఎనర్జీ ప్లాంటును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐటీ ప్రొఫెసర్లు సుబ్రమణ్యం, సైదులు, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను తరలిస్తున్న టిజి ఆర్టీసీ
## బస్సులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

*హన్మకొండ జిల్లా బ్యూరో-(ప్రభాతవార్త):*



రాష్ట్ర వ్యాప్తంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో శుక్రవారం మధ్యాహ్నం ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు పాల్గొ నుటకు జిల్లాలోని ఉపాధ్యాయులను తరలిస్తున్న టిజి ఆర్టీసీ బస్సులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారం భించారు.

## గుడుంబా స్థావరాలపై అధికారుల దాడులు

### -10కేసుల నమోదు..ఐదుగురు అరెస్ట్

### -1200లీటర్ల చక్కెర పానకం ధ్వంసం

*కాటారం, ఆగష్టు 2, ప్రభాతవార్త*



నాటుసారా నిర్మూలన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం ఎక్సైజ్ పోలీస్ శాఖ సమన్వయంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమాలసన్ రెడ్డి, వరంగల్ డిప్యూటీ కమీషనర్ అంజన్‌రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని గంగారం, పంకెన, పలిమెల, పెగడపల్లి, ప్రేమ్‌నగర్, గాదంపల్లి, అద్వాలపల్లి, కాళేశ్వరం, కన్నెపల్లి గ్రామాలలో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 10మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు 33లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, 1200లీటర్ల చక్కెర ఆనకంను ధ్వంసం చేసినట్లు తెలిపారు. అనంతరం గుడుంబా సేవించడం, విక్రయించడం వాటి వల్ల జరిగే అనార్థలపై గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో ఎవరైనా నాటుసారాయి అమ్మినా, తయారు చేసినా, రవాణా చేసిన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దాడుల్లో భూపాలపల్లి డిటిఎఫ్ ఇన్స్‌పెక్టర్ టి.రాజ సమ్మయ్య, కాటారం, మహదేవపూర్ పోలీస్ సిఐలు ఈ.నాగార్జున రావు, రామ్‌చందర్ రావు, కాటారం, మహాముత్తారం, కాళేశ్వరం, పలిమెల పోలీస్ ఎస్సైలు మ్యాక అభినవ్, మహేందర్ కుమార్, ఛక్రపాణి, తమాషా రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై బి.కిష్టయ్య, హెడ్ కానిస్టేబుళ్లు రామ్‌చందర్, కోటేశ్వర్, వెంకటరాజ్, సునీల్‌తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరం

### -అల్లీపూర్, ధన్వాడలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

*కాటారం, ఆగష్టు 2, ప్రభాతవార్త*



చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరమని, అప్పుడే పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలని అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. శుక్రవారం కాటారం మండలంలోని అల్లీపూర్, ధన్వాడ గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు తల్లిపాల ప్రాముఖ్యతపై పలువురికి అవగాహన కల్పించారు. ప్రతి సంవత్సరం ఆగష్టు 1నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిడ్డలకు ముర్రుపాలు పట్టించడం పట్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. దీంతో రోగనిరోధక శక్తి పెంపొందుతుందని, చిన్నారులకు ఖచ్చితంగా ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలని, తర్వాత తల్లిపాలతో పాటు అదనంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని పేర్కొన్నారు. అనంతరం హ్యాండ్ వాష్ యొక్క ప్రాముఖ్యత పట్ల వివరించారు. కార్యక్రమంలో అల్లీపూర్ అంగన్‌వాటీ టీచర్ ఎం.శ్రీలత రెడ్డి, ధన్వాడ అంగన్‌వాడీ టీచర్‌లు కారెంగుళ శ్రీలత, తిత్తుల రజిత ఆయా మరియు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అర్ధరాత్రి దొంగలు..!

### -350కిలో కాఫర్ వైర్ చోరీ..

### -సీసీ కెమెరాలు ఉన్న ఆగని దొంగతనం..

*భూపాలపల్లి రూరల్, ఆగష్టు 2, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని జంగేడులో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ మరియు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తు కేంద్రం(ఎస్‌పియం) కొనసాగుతుంది. గురువారం అర్ధరాత్రి ఒంటిగంట సమయాన సబ్‌స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఉన్న దొంగలు తమ చేతివాటాన్ని ఉపయోగించి 350కిలోల కాఫర్ వైర్ చోరి చేసినట్లు సమాచారం. ఈవిషయమై విద్యుత్ శాఖ అధికారులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కాఫర్ వైర్ చోరీ ఇంటి దొంగల పన లేదా బయటి వారు చేశారనేది తేలాల్సి ఉంది.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక

*కాటారం, ఆగష్టు 2, ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. శుక్రవారం కాటారం మండలంలోని సబ్‌సెంటర్ పరిధిలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో బయ్యారం, చింతకాని, బొప్పారం, ప్రతాపగిరి, గంగారం, దామెరకుంట, ఒడిపిలవంచ, కొత్తపల్లి, ఆదివారంపేట, గారేపల్లి, విలాసాగర్, ధర్మసాగర్, దేవరాంపల్లి, అంకుషాపూర్, పోతులవాయి, శంకరాంపల్లి, రేగులగూడెం గ్రామాలలో ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్‌లు గ్రామాలలో పర్యటిస్తు విష జ్వరాలు ప్రబలకుండా ప్రతి ఇంటింటికి తిరిగి జర సర్వేలు చేపడుతూ డ్రైడే గురించి, పరిసరాల పరిశుభ్రత పట్ల తీసుకోవాల్సిన చర్యల గురించి పూర్తి స్థాయిలో గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య శిభిరం నిర్వహించారు. ప్రజలకు



ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ధన్వాడ గ్రామంలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక గ్రామాన్ని సందర్శించి గ్రామంలో డ్రైడే నిర్వహించారు. ప్రజలంతా ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రైడే ఖచ్చితంగా నిర్వహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మంతెన మౌనికతో పాటు, ఎంఎల్‌హెచ్‌పి వందన, సిహెచ్‌ఓ నిర్మల, హెల్త్ సూపర్‌వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్ తేజావత్ సమ్మయ్య, ఏఎన్ఎం రజిత,, ఆశాలు, గ్రామాలలో ఏఎన్ఎంలు, ఆశాలు, మరియు గ్రామ పంచాయతీలు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును తక్షణమే అమలు చేయాలి

*పర్వతగిరి,ఆగష్టు 2, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామ తెలంగాణ అంబేద్కర్ సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఈ సందర్భంగా పర్వతగిరి మండలం మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ మూడు శతాబ్ధాలుగా పోరాటాల ఫలితమే ఎస్సీ రిజర్వేషన్ ఉప వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇవ్వడం పాలకుల గుణపాఠం అని అన్నారు.ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సామాజిక న్యాయమునకు ఊపిరి పోసింది.దీనిని తక్షణమే ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు మరియు కేంద్ర ప్రభుత్వం అమలు చేయవలసిని బాధ్యత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు వల్లందాస్ చిన్న రంగయ్య, వల్లందాస్ ఎల్లయ్య, నరుకుడు సమ్మయ్య, ఇల్లందుల భాస్కర్, వల్లందాస్ కుమారస్వామి పాల్గొన్నారు.

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాదిగ ఉద్యోగులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 2 ప్రభాతవార్త :*

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం కాంట్రాక్టు, పార్ట్‌టైం నాన్ టీచింగ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ, అంబేద్కర్‌లకు పాలాభిషేకం చేస్తూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయడం గురించి సుప్రీంకోర్టు తీర్పు వెలువడించడంపై మాదిగ ఉద్యోగులందరూ హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్ మాట్లాడుతూ గత 30ఏళ్ల పోరాటం ఈ ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి గొప్పతీర్పు వెలువరించిందని, న్యాయమూర్తులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమానికి అతిథిగా కేయూ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ చిర్ర రాజు హాజరై దేశంలో అన్నికులాలకు జనాభా ప్రాతిపదికన సమాన న్యాయం జరగాలని భావించి ఈవిధంగా సుప్రీంకోర్టు నుంచి తీర్పురావడంపై స్వాగతిస్తు మాదిగ ఉపకులాలకు అందరికి న్యాయం జరగడంపై తన పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ బాధ్యులు డా.మాదాసి కనకయ్య,డా.జుల సత్యంమాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణలో వర్గీకరణను అమలు చేస్తామని, ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌లలో సైతం అమలు చేసి మాదిగ ఉపకులాలకు న్యాయం చేస్తామనడంపై సంతోషం వ్యక్తంచేశారు. నాన్‌టీచింగ్ నాయకులు పుల్ల సుశీల్‌మాట్లాడుతూ మూడు దశాబ్దాల కళ నెరవేరుతున్నందుకు దీనిపై అహర్నిశలు శ్రమించిన మందకృష్ణ మాదిగకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో డా.డి.భిక్షపతి, డా.మామిడి లింగయ్య, డా.ఐలేశ్వర్, డా.ఎ.రవీందర్, డా.ఎస్.స్వామి, డా.ప్రవీణ్, డా.మోహన్, డా.టి.సంజీవ్, డా.ఎన్.చందర్, కళాశాల నాన్‌టీచింగ్ నుంచి సూపరింటెండెంట్ పద్మావతి, మహర్షి, రాజేష్, శ్వేత, ఉపేందర్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ట్రెజరీ డీడీకి శుభాకాంక్షలు తెలియజేసిన టిఎన్జీవోస్

*ప్రభాతవార్త-సుబేదారి:*



హనుమకొండ జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆకవరం శ్రీనివాస కుమార్‌ను టిఎన్జీవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేషన్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాదికారి పనికెల రాజేష్, ఖజానా శాఖ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, కేంద్ర సంఘం నేతలు శ్యాంసుందర్, కత్తి రమేష్, గౌతమ్, మోయిజ్, లక్ష్మీప్రసాద్, జిల్లా నాయకులు రాజేష్, ఖన్నా, కుమారస్వామి, గౌతమ్, ప్రణయ్, పృథ్వీ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పును వ్యతిరేకించిన మాలమహానాడు

*రాయపర్తి ఆగష్టు 2 ప్రభాతవార్త :*



ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాల మహానాడు ఆధ్వర్యంలో వ్యతిరేకించారు. ఈసందర్భంగా రాయపర్తి మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల మహానాడు మండల అధ్యక్షులు ఉబ్బని సింహాద్రి మాట్లాడుతూ గురువారం సుప్రీంకోర్టు వెలువరించిన ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని గతంలో చెప్పిన కోర్టులే మరల మోడీ ప్రభుత్వం కలిసి మెలిసి ఉన్న మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టాలని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటించకుండా కోర్టు ద్వారా ఈ విషయాన్ని చెప్పించడం మాలలు అంటే భయపడే మోడీ ప్రభుత్వం ఈ విధంగా దళితుల మధ్యలో ఐకమత్యం లేదని బీజేపీ కాంగ్రెస్ ఇతర పార్టీలు రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు మాలలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయన్నారు. మన మధ్య ఐక్యత చూపిన అమరుడు దివంగత మహానేత పీవీ రావు నాయకత్వంలో జరిగిన మరల మరోసారి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో మాలమహానాడు ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షులు కమటం వీరస్వామి, జిల్లా యూత్ అధ్యక్షులు ఉబ్బని మధు, మండల యూత్ అధ్యక్షులు ఉబ్బని నవీన్, సంఘం నాయకులు అశోక్, వెంకటేశం, మల్లేశ్, రాజు, మారయ్య, ఉప్పలయ్య, ఎల్లయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## మహిళలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

### -13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్ కుమార్

పరకాల, ఆగస్టు 2, ప్రభాతవార్త



మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులు బహిరంగ క్షమాపణ చెప్పాలని పరకాల పురపాలక సంఘం 13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ఎందుకు కల్పిస్తున్నారని,మహిళా ప్రతినిధులను అవమానించేందుకా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సభలో ప్రతిపక్ష నాయకులు అడిగిన వాటికి సమాధానం చెప్పలేకే దాటవేసే ధోరణికి పాల్పడుతూ మహిళా ఎమ్మెల్యేలను అవమానపర్చడం సీఎం హోదాకు తగదని దుయ్యబట్టారు.ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలు కష్టపడి ప్రజల మధ్యలో తిరిగి నేతలైన గొప్ప ఆడబిడ్డలని,ప్రజల దీవెనలు కార్యకర్తల ఆశీర్వాదంతో గెలిచి వచ్చినవాళ్లని రేవంత్ లాగా పార్టీలు మారి పదవులు తెచ్చుకున్న వాళ్లు కాదని విమర్శించారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి బుద్ది తెచ్చుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని,ఏ మొహం పెట్టుకుని వచ్చావని ఉపముఖ్యమంత్రి భట్టి అనడం అన్యాయమన్నారు.భారతీయ కుటుంబ వ్యవస్థలో మహిళలకు అగ్రస్థానం ఉన్నదని ఎత్రానర్యస్తు పూజ్యంతే-తత్రారమంతే దేవత అని మహిళా గౌరవించుకునే గౌరవించుకునే సమాజంలో చట్టసభల్లో అనుభవం కలిగిన మహిళా ఎమ్మెల్యను ఎమ్మెల్యేను కించపరిచినట్లు మాట్లాడడం రేవంత్ రెడ్డి నీచమైన రాజకీయాలకు నిలువుటద్దమని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే దాదాపు వెయ్యి లైంగిక దాడి కేసులు నమోదయ్యాయంటే మహిళలకు రక్షణ ఏ మాత్రం ఉందో అర్థం చేసుకోవచ్చని నిలదీశారు.ఇద్దరు మహిళా ప్రజాప్రతినిధులపై చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకుని రేవంత్ రెడ్డి,భట్టి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## సుప్రీం కోర్టు తీర్పు,మాదిగల అభ్యున్నతికి మలుపు

### మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణ

పరకాల, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం శుభపరిణామమని పరకాల పురపాలక సంఘం చైర్మన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు.శుక్రవారం సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేస్తు సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత 30సంవత్సరాలుగా ఇటువంటి తీర్పు కోసం మందకృష్ణ మాదిగ ఎన్నో త్యాగాలను చేశారని,సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పునే తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు.30ఏళ్ల పోరాటం మాదిగల కళ నేటికి సహకారం అయిందని హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ సాధించడంతో ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు.ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలిపిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, కౌన్సిలర్లు ఎకు రాజు, సంపత్, రమేష్, కాంగ్రెస్ నాయకులు చెరుపెల్లి మొగిలి, బొచ్చు మోహన్, ఎకు సారయ్య, గోవింద రవీందర్, లక్కం వసంత, పసుల విజయ, కోమల బొచ్చు జెమిని, గొట్టే రమేష్, గోవింద సురేష్, ఏకు రవికుమార్, మడికొండ చెంగల్ రావు, ఒంటేరు రవికుమార్, బొచ్చు జితేందర్, బొబ్బిలి సుధాకర్, మడికొండ సంపత్, దుప్పటి రాజేష్, గోవింద శ్రీనివాస్, ఒంటేరు సుమన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సోయం వీరస్వామి సేవలు మరువలేనివి

### -ఘనంగా భీమవరంలో వీరస్వామి ద్వితీయ వర్ధంతి సభ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం మారుమూల గ్రామమైన మారాయిగూడెం పంచాయతీ భీమవరం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సీపీయం నాయకుడు సోయం వీరస్వామి సేవలు మరువలేనివని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్‌లు అన్నారు. సోయం వీరస్వామి రెండవ వర్ధంతి సభ భీమవరం గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వీరస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ .. ఏజెన్సీలోని మారుమూల గ్రామపంచాయతీ అయిన మారాయిగూడెం గ్రామపంచాయతీలో ఉన్న గ్రామాలలో వీరస్వామి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందున్నారని, మారుమూల ప్రాంతాలకు రోడ్లు, విద్యుత్, త్రాగునీరు తదితర సౌకర్యాల కల్పనలో తనవంతు కృషి చేశారని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, బొల్లి సూర్యచంద్రరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

### - ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు గట్టెట బాబు

రాయపర్తి ఆగస్టు 2 ప్రభాతవార్త :





రాజ్యాంగబద్ధమైన ఎస్సీ ఎబీసీ డీల వర్గీకరణకోసం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వర్గీకరణకు నవాకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గట్టెట బాబు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఇల్లందుల భగవాన్, రాయపర్తి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిర్ర మల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీల వర్గీకరణకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖమంత్రి దామోదర నరసింహ లకు కృతజ్ఞతలు తెలియచేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తులు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ తీరుపును ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఎన్నో అవమానాలు, రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు గురై మాదిగ రిజర్వేషన్‌పోరాట సమితి ఉద్యమాన్ని ముందుకు నడిపిన మందకృష్ణ మాదిగకు వందనాలు తెలిపారు. ఈ వర్గీకరణ మన 59కులాలు వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రజలు సంతోషంగా సంబరాలు జరుపుకుంటున్నారు. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారు.విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ తీర్పుచెప్పిన నేపథ్యంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని సీఎం స్పష్టంచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న ఉద్యోగ నియామకాల ప్రక్రియలో కూడా మాదిగ మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు చేపడుతామని అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకవస్తామని సీఎం తెలిపారన్నారు.

## వ్యవసాయ కూలీ రేట్ల కోసం పోరాడుదాం -వ్యకాస

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని పాండవుల బస్తీలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచుతున్నాయని, సామాన్య ప్రజలు, వ్యవసాయ కార్మికులు కొనలేని పరిస్థితి, బతకలేని పరిస్థితి దాపురించిందని వాపోయారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు కనీస వేతనం రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెరుగుతున్న నిత్యావసర ధరలను నియంత్రించాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ డబ్బులు, ఉపాధి కార్మికులకు వెంటనే చెల్లించాలని కోరారు. సమావేశంలో ఉమా,లలిత, సాయికుమార్, సాంబయ్య, పుట్టి కృష్ణ, ఆదెమ్మ, పుల్లయ్య, రవణమ్మ, వీరస్వామి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

పరకాల,ఆగస్టు 2, ప్రభతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుండి 9వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పరకాల పురపాలక సంఘం చైర్పన్ సోదా అనిత రామకృష్ణ సూచించారు.శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో పాలకవర్గ అత్యవసర సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత,మొక్కలు నాటడం,తాగునీరు,వివిధ సంస్థల పరిశుభ్రత,వీధి కుక్కల బెడద తగ్గించడం వంటి అంశాలను చేపట్టాలన్నారు.పట్టణంలోని వార్డుల్లో నీరు నిలువ ప్రదేశాలన్నింటిని గుర్తించి నిల్వ ఉండకుండా పూడ్చి వేయాలని,దోమల రాకుండా అరికట్టాలని చెప్పారు.ప్లాస్టిక్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్ వాడకుండా చూడాలని అన్నారు.ఎక్కడైనా తాగునీరు లీకేజీలు ఉన్నట్లయితే వెంటనే వాటిని అరికట్టాలని,కుక్కల బెడద ఇటీవల ఎక్కువైందని ప్రజలు కుక్కల బారిన పడకుండా చూడాలని అన్నారు.మున్సిపాలిటీలలో అన్ని ఇండ్లకు మిషన్ భగీరథ తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చే ఆస్కారం ఉన్నందున అన్ని పాఠశాలలు,అంగన్వాడీలలో విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు.స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమంలో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేయాలని ఆమె కోరారు.అనంతరం నూతనంగా గ్రేటర్ వరంగల్ నుండి పరకాలకి బదిలీ పై వచ్చిన మున్సిపల్ అధికారులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.వర్షాకాలం నేపథ్యంలో మున్సిపల్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వెటర్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైసన్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది రైతులతో కలిసి శుక్రవారం పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పక్కకు ఒరిగిన కరెంటు స్తంబాలను సరిచేసి విద్యుత్ వైర్లను మరమ్మత్తులు చేశారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఉన్న పిచ్చిచెట్లను తొలగించారు. మండల పరిధిలోని సీతారాంపురం, నర్సాపురం, రామారావుపేట తదితర గ్రామాలలో విద్యుత్ తీగల సమీపంలో ఉన్న చెట్లను తొలగించారు. ఆ గ్రామ రైతులతో సమావేశం నిర్వహించారు. ఆటో స్టార్టర్‌లను తొలగించి కెపాసిట్లను అమర్చుకోవాలని రైతులకు విద్యుత్ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం విద్యుత్ ఏఈ మోహన్‌రెడ్డి, లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, జేఎల్‌ఎం రామచందర్, రైతులు అన్నే సత్యనారాయణమూర్తి, కొడాలి లోకేష్‌బాబు, బొల్లోజు రవికుమార్, కొల్లి గోవిందరావు, అన్నె శ్రీనివాసరావు, కొడాలి మల్లికార్జునరావు, వెంకటకృష్ణ, కాంతారావు, అనిల్, సురేంద్ర, తదితర రైతులు పాల్గొన్నారు.

## నేడు దుమ్ముగూడెం మండల సర్వసభ్య సమావేశం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో జి.ముత్యాలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పూర్తి నివేదికలతో శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే మండల పరిషత్ సమావేశానికి హాజరు కావాలని ఎంపీపీ రేసులక్ష్మి అధ్యక్షతన జరిగే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.